www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 261 సోమవారం, జూన్ 02, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

### - జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు



/హైదరాబాద్,జూన్ 01: తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారం భించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించ నుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరు గుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వ నున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో

## ముస్లిం ఓటు బ్యాంక్‌లపైనే ఆమె 'మమత'

### - బెంగాల్ బిజెపి భేటీలో అమిత్ షా



/కోల్‌కతా,జూన్ 01: మమత బెనర్జీ యధావిధిగా మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ఆపరేషన్ సిందూర్‌ను అదే పనిగా వ్యతిరేకిస్తున్నారని హెూం మంత్రి అమిత్ షా విమర్శించారు. దేశ భద్రత విషయం అయిన సిందూర్‌పై కూడా మమత తన వైఖరిని చాటుకుని దిగజారారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఇక్కడ బిజెపి నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బిజెపి ఏర్పాటు చేసిన ఈ సభలో వారికి కర్తవ్య బోధ చేశారు. మమత ఎప్పుడూ ముస్లిం ఓటు బ్యాంక్‌ల కోసం పాటుపడుతుంది. ఇందుకు ఎంతకైనా తెగిస్తుంది. ముర్షీదాబాద్‌లో ఇటీవలి ఘర్షణలు పూర్తిగా ఇక్కడి టిఎంసి రాష్ట్ర ప్రభుత్వ ప్రేరణతో సాగినవే అని ఆరోపించారు. వచ్చే ఏడాది ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి పూర్తి స్థాయిలో సమాయత్తం కావల్సి ఉంది. టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చూడాల్సి ఉంది. ఇందుకు పార్టీ వర్గాలు పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లా ల్సి ఉంటుందని చెప్పారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ బెంగాల్‌లో పర్యటించి వెళ్లారు. మమత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక్కడ ఎన్నికల్లో ఆపరేషన్ బెంగాల్ వంటిది జరగాల్సిందే అని వ్యాఖ్యానించి వెళ్లారు. ఆపరేషన్ సిందూర్‌పై మమతకు , కేంద్రానికి మధ్య తీవ్రస్థాయి వివాదం సాగుతోంది. మోడీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికే ఈ ఆపరేషన్‌కు దిగిందని, వాస్తవాలు కప్పిపుచ్చిందని మమత బెనర్జీ ఆరోపిస్తూ వచ్చారు.



## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

/హైదరాబాద్,జూన్ 01:హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాత అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మిస్ వరల్డ్ కావాలన్నది తన కల అని చెప్పింది. "ఇన్నాళ్లకు నా కల నెరవేరింది. తెలంగాణ ఆతిథ్యం బాగుంది. ఇక్కడ చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయి. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తా" అని

వివరాలు 2లో

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..




హైదరాబాద్,జూన్ 01: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం. అనతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నాం. తెలంగాణ మరింత ప్రగతిని సాధించాలి. సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి. ప్రజల జీవన విధానం గుణాత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నా మని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు. సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకు న్నామని కేసీఆర్ వివరించారు.

వివరాలు 2లో

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

- బిఆర్ఎస్ హయాంలోని తెలంగాణ సక్సెస్ స్టోరీని
- ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా వివరించిన కెటిఆర్
- లండన్ నుంచి అమెరికా డల్లాస్‌కి పయనం
- డల్లాస్‌లో కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు




/హైదరాబాద్,జూన్ 01: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు యుకె పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయ గాథను కెటిఆర్ అద్భుతంగా వినిపించారు. అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యుకెలో అడుగుపెట్టిన కెటిఆర్‌కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కెటిఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న

వివరాలు 2లో

## టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మల్లు రవి బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్,జూన్ 01: టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు (ఆదివారం) సాయంత్రం గాంధీభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ చైర్మన్ జి చిన్నారెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీలు బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహ బూబ్‌నగర్), వంశీ కృష్ణ (అచ్చంపేట), వీర్లపల్లి శంకరయ్య (షాద్‌నగర్) , రాజేష్‌రెడ్డి ( నాగర్ కర్నూల్) మేఘారెడ్డి (వనపర్తి), కసిరెడ్డి నారా యణ రెడ్డి (కల్వకుర్తి ), శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), మలరెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం) శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ క్రమ శిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఎంపీ మల్లు రవికి శంషాబాద్ విమానా శ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో టాప్‌లేని కారులో ఊరేగింపుగా గాంధీభవన్ చేరుకున్నారు. గాంధీభవన్ వద్ద కూడా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ డప్పులు వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.






## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

/హైదరాబాద్,జూన్ 01:తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

వివరాలు 2లో

## రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవం సీఎం రేవంత్ శుభాకాంక్షలు



/హైదరాబాద్,జూన్ 01: జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడు తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి)

రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధుల ను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయిం చింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ సుందరి ఓపల్ సుచాత పేర్కొన్నారు.కాగా, శనివారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరిగిన 72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చేతుల మీదుగా ఓపల్ సుచాత ధరించారు. ఈ పోటీల్లో 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్ మిస్ పోలాండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్ గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందజేస్తారు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఈదురుగాలులు వీస్తాయని.. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. 6న కరీంనగర్, పెద్ద పల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు వీచే అవకాశాలున్నా యని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదు: కిషన్ రెడ్డి

/హైదరాబాద్,జూన్ 01: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. దేశాభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ నుంచే వెళ్తున్నాయని పేర్కొన్నారు. బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదని ధీమా వ్యక్తం చేశారు.

## రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు

### - 40 విమానాలు ధ్వంసం ..సైబీరియా హిట్

కీవ్,జూన్ 01: రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్లు ఆదివారం భీకర దాడికి దిగాయి. కనీసం 40 విమానాలు ధ్వంసం అయ్యా యి. అదును చూసుకుని , అత్యంత వ్యూహాత్మకంగా రష్యాపై ఉక్రెయిన్ ఎదురుదాడి జరిపింది. ఎయిర్‌బేస్‌పై మారుమూల ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైమానిక దాడి జరిపిందని ఇరుకుస్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని శ్రీద్ని గ్రామం శివార్లలో సైనిక స్థావరం ఉంది.ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీస్ (ఎస్‌బియు) ఈ భారీ స్థాయి సైనిక చర్యకు పాల్పడిందని, 40 కు పైగా యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యాలోని మరికొన్ని లోతట్టు ప్రాంతాల్లోని సైనిక

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఎయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కెటిఆర్ ఆయనను పరామర్శిం చారు. మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్‌ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 28 తేదీన బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్‌లో సమావేశమైన కెటిఆర్, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. 30వ తారీఖున బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన కెటిఆర్,ఆర్థిక రంగాన్ని స్థిరమైన వృద్ధితో నడిపించడంలో ప్రపంచానికి తెలంగాణ ఎలా దిక్సూచీగా మారిందో అద్భుతంగా వివరించారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పిడిఎస్ఎల్ సంస్థ నాలెడ్జ్ సెంటర్‌ను వార్విక్ యూనివర్సిటీలో మే 31 నాడు కెటిఆర్ ప్రారంభించారు. యుకె పర్యటన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.**దలాస్‌లో కెటిఆర్‌కు ఘనస్వాగతం...** యుకె పర్యటన ముగించుకొని అమెరికాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు కెటిఆర్ యుకె నుంచి అమెరికాలోని డల్లాస్‌కి బయలుదేరి వెళ్లారు. డాలస్‌కు చేరుకున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ యుఎస్ఎ విభాగం ప్రతినిధులతో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్యనాయకులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

# ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

- సన్నబియ్యం జోరు
- ప్రస్తుతం నెలకు 1.9 లక్షల టన్నుల డిమాండ్
- మూడు నెలలకు ఆరు లక్షల టన్నులు

/హైదరాబాద్,జూన్ 01: రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గొడౌన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది.**రాష్ట్రంలో ఆరు లక్షల టన్నుల బియ్యం అవసరం..** రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నాయి. వీటి కింద 2.85 కోట్ల మంది



రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్దిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది. ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది.జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు సుమారు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. మేరకు మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, అక్కడి నుంచి డీలర్లకు సన్న బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నది.ఇకపై మూడు నెలలకు కలిపి జూన్ నెల నుంచి ఒక్కొక్క లబ్దిదారుడికి 18 కిలోల సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు కోటా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. **మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో..** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 619 రేషన్ దుకాణాల్లో జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి బియ్యాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో దుకాణంలో 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసే సామర్థ్యం ఉందని, ప్రతి లబ్ధిదారుకు అందించే బాధ్యత తమదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందించేందుకు కార్యాచరణ చేపట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో 5,37,810 రేషన్ కార్డులు ఉండగా 18,65,353 మంది లబ్ధిదారులు ఉన్నారు.

# జిహెచ్‌ఎంసిలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ

**ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లు రద్దు చేయాలి**

**అక్రమాలకు తావిస్తోన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లేఖ**

/హైదరాబాద్,జూన్ 01: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి వార్డుల వారీగా మళ్లీ టెండర్లు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సిఎం రేవంత్ రెడ్డికి ఆమె బహిరంగ లేఖ రాశారు. జిహెచ్‌ఎంసిలోని 150 డివిజన్లలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం కలుగుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే నిబంధనలు పెట్టారని ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నారని వివరించారు.టెండర్లలో పాల్గొన్న స్థానిక కాంట్రాక్టర్లకు ఆయా డీలర్లు వాహనాలు సరఫరా చేసేందుకు సమ్మతి ఇవ్వకపోవడంతో వారు కర్ణాటక డీలర్ల నుంచి ఎంఒయు తీసుకొని టెండర్లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ కాంట్రాక్టర్లు ఎంఒయుకు సంబంధించిన ఫిజికల్ కాపీలు సమర్పించడానికి జిహెచ్‌ఎంసిలోని కొందరు అధికారులు




తగినంత సమయం ఇవ్వడం లేదని.. మెడపైకి కత్తి పెట్టి కొన్ని గంటల వ్యవధిలోనే కాపీలు సమర్పించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఫిజికల్ కాపీలు సమర్పించలేదనే సాకు చూపించి స్థానిక కాంట్రాక్టర్లను టెండర్లలో డిస్ క్వాలిఫై చేసి తాము ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేలా కొందరు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ప్రచారంలో ఉన్నదని తెలిపారు. ఈ పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే అవకాశం ఉండేదని, ఇప్పుడు జిహెచ్‌ఎంసి జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు.ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. కేవలం ఆ కారణంతోనే ఒక ఏడాదికి గతంలో అయ్యే వ్యయం రూ.5.40 కోట్లు అయ్యే వ్యయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగి రూ.11.25 కోట్లకు చేరిందని, అంటే ఏటా రూ. 5.85 కోట్ల ప్రజాధనం అధనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి చూస్తున్నందున ఆ శాఖ పరిధిలోని జిహెచ్‌ఎంసి టెండర్లలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి గతంలో మాదిరిగా వార్డుల వారీగా మళ్లీ టెండర్లు పిలిస్తే 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు. దీనికి విరుద్ధంగా సిహెచ్‌ఎంసి జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చేసే అవకాశం లభించిందని, ఆ తొమ్మిది టెండర్లను కూడా రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. జిహెచ్‌ఎంసిలో టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగానికి ప్రయత్నిస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు.

## ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం

/హైదరాబాద్,జూన్ 01: ఈ నెల 5న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు.రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు.మరింత లోతుగా విశ్లేషించి లబ్ది దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి

## పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్

- కేంద్రానికి కాంగ్రెస్ డిమాండ్ తీవ్రతరం



/న్యూఢిల్లీ :జూన్ 01: పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు.ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది. భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య**

**ప్రభుత్వ పాఠశాలలో తన విద్యార్థులను చేర్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఎంపీపీఎస్సీ**





**ములుగు ప్రతినిధి జూన్ 01 (పీపుల్స్ న్యూస్):** లక్ష్మీదేవి పేట,ప్రధానోపా ధ్యాయులు సూత్రాల రవి, సీనియర్ ఉపాధ్యా యులు పెండ్యాల సలేంద్రంలు కోరారు.ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు టాప్ ర్యాంక్ లో నిలిచారని తెలిపారు.లక్ష్మీదేవి పేట పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, సంవ త్సరం నుండి విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారికి ఉత్తమ బోధన అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కాలనీలలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తాం

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** కాలనీలలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిబహదూర్ పల్లిలోని "ప్రణీత్ ఫ్లోరా"లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగు నీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా పంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించి అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, త్వరలోనే మంజీరా నీటి సరఫరా కలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు,దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్,మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.కె.స్టీల్ ట్రేడర్స్ అండ్ రాయల్ స్టీల్ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, జూన్ 01, (పీపుల్స్ న్యూస్ ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి స్టీల్ సిటీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఐ.కె.స్టీల్ ట్రేడర్స్ అండ్ రాయల్ స్టీల్ ఎంటర్ ప్రైజెస్" ను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్య నారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఇబ్రహీం ఖాన్, అబ్దుల్ ఆరిఫ్, సయ్యద్ మెహరాజ్, మొయిన్ పటేల్, మహమ్మద్ ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాటుపడాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూన్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి పాటుపడాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి విషయంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు ఐకమత్యంగా ఉండి మిగతా కాలనీలకు ఆదర్శవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎస్.గోపాల్, ప్రధాన కార్యదర్శి సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారులు దయాకర్ రెడ్డి, ఎస్.వి.ఎన్ చారి, ఉపాధ్యక్షులు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ శంకర్, సంయుక్త కార్యదర్శి శ్రీపాద్, కార్యనిర్వహక కార్యదర్శి అనంత రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి ఎన్.కె.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం మానసిక శాంతిని పెంపొందిస్తుంది







**ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్**

**ములుగు ప్రతినిధి జూన్ 01( పీపుల్స్ న్యూస్):**ధ్యానం ( మెడిటేషన్ ) అనేది మానసిక శాంతిని, స్థిరతను మరియు అవగాహనను పెంచేందుకు ఉపయోగించే ఒక సాధన విధానం. దీనికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి-శారీరకంగా,మానసికంగా, భావోద్వేగ పరంగా, ఆధ్యాత్మికంగా. ముఖ్యమైన ఉపయోగ పడుతుంది అన్ని ఏటూరు నాగారం ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం యోగ గురువు ఎర్రం కానీ రాంబాబు ఆధ్వర్యంలో యోగ మహోత్సవాలు నిర్వహించారు. యోగ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఏ ఎస్పీ వివరించారు.

**మానసిక ప్రయోజనాలు:**

ఆందోళన తగ్గించటం ధ్యానం మనస్సు స్థిరపడేలా చేస్తుంది. దాంతో టెన్షన్, ఆందోళన తగ్గుతాయి.

స్ట్రెస్ లెవెల్స్ తగ్గుతాయి

కార్టిసోల్ అనే స్ట్రెస్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది.

ఫోకస్ మేం?రీ పెరుగుతాయి ధ్యానం సాధన వల్ల ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగవుతుంది.

ఇతరుల పట్ల దయాభావం పెరుగుతుంది - లవింగ్ కైండ్నెస్ మెడిటేషన్ వంటి ధ్యానాలు పరస్పర ప్రేమ, క్షమాభావాన్ని పెంచుతాయి.

**భావోద్వేగ ప్రయోజనాలు:**

మూడ్ మెరుగవుతుంది ధ్యానం డిప్రెషన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది -వ్యక్తిగత అవగాహన మెరుగు పడుతుంది.

ఎమోషనల్ రెగ్యులేషన్ మెరుగవుతుంది

ఆవేశాలను కంట్రోల్ చేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

**శారీరక ప్రయోజనాలు:**

బీపీ హార్ట్‌రేట్ తగ్గుతాయి సౌమ్యంగా శ్వాస తీసుకోవడం వల్ల హృదయ స్పందన తగ్గుతుంది.

నిద్ర మెరుగవుతుంది - మైండ్ రిలాక్స్ అవ్వడం వల్ల సరిగ్గా నిద్రపడుతుంది.

నొప్పులు, క్రానిక్ పెయిన్ తగ్గుతాయి - మైండ్‌బాడీ కనెక్షన్ ద్వారా దీర్ఘకాల నొప్పులు తగ్గవచ్చు.

**ఆధ్యాత్మిక ప్రయోజనాల**

ఆత్మచింతన పెరుగుతుంది -"నేను ఎవరు?" అనే ప్రశ్నకు లోతైన ఆలోచన చేస్తుందినిజమైన ఆనందాన్ని అనుభవించవచ్చు ధ్యానంతో మనస్సు వెలుపలి విషయాలకు ఆధారపడకుండా ప్రశాంతతను అనుభవిస్తుంది. అని తెలిపారుఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. సిఆర్పిఎఫ్ సిఐ రాంబాబు. ప్రొబిషన్ ఎస్సైలు. సివిల్. సీఆర్ పి ఆఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో పాడిగేద మృతి..

**విద్యుత్తు అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.**




**రేగొండ,జూన్ 1(పీపుల్స్ న్యూస్):**విద్యుత్తు అధికారుల అశ్రద్ధ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పాడి గేద విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన మార్త నర్సయ్య అను రైతుకు చెందిన పాడి గేదె మేతకు వెళ్ళగా విద్యుత్తు స్తంభం పైనుంచి కిందికి వదిలివేసిన విద్యుత్ వైర్ కు తగిలి అక్కడికక్కడ మృత్యువాత పడింది. వాడి లేదా విలువ సుమారు రూ 80 వేలు ఉంటుందని గ్రామానికి చెందిన రైతులు పేర్కొన్నారు.కాగా దమ్మన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల నుంచికాంట్రాక్టర్లు విద్యుత్తు వైర్లను మార్చుతున్న పనులు జరుగుతున్న నేపథ్యంలో, సింగిల్ ఫేస్ వైర్లను త్రీఫేస్ గా విద్యుత్తు పనులను కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ల సిబ్బంది విద్యుత్ పాత వైర్లను మార్చుతూ కొత్త వైర్లు బిగిస్తున్నారు.మరమ్మత్తులో భాగంగా స్తంభం పైనుంచి పాత వైరు కట్ చేయకుండా విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేద మేతకు రాగా షాక్‌తో పడిందనీ బాధితుడు నరసయ్య పేర్కొన్నారు.విద్యుత్ షాక్‌కు గురై గేద మృతి చెందిన సంఘటన తెలుసుకున్న రైతులు స్థానిక మాజీ ఎంపీటీసీ ఐలు శ్రీధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్తు అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. దానితో విద్యుత్తు అధికారులు విద్యుత్ సరఫరా నిలపవేసి సంఘటన స్థలాన్ని సందర్శించి పెంచనాను నిర్వహించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా అటువైపు ప్రజలు పిల్లలు వెళ్లి ఉంటే ప్రమాద బారిన పడేవారని గ్రామస్తులు ఆందోళనలు వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా విలువగల పాడి గేద చనిపోవడం తో రైతుకు నష్టపరియారాన్ని అందించి ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్, గ్రామానికి చెందిన రైతులు కోరారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**






**ములుగు ప్రతినిధి జూన్ 01 (పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జూన్ 2 తేదీ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని , గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలు ఉదయం 8.45 గంటలకు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంకు జిల్లా ఎస్పి చేరుకుంటారు.ఉదయం 8.50 నిమిషాలకు జిల్లా కేంద్రంలోని తంగేడ మైదానం కు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేరుకుంటారు.ఉదయం 08.55 గంటలకు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం కు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు.ఉదయం9.00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు.ఉదయం 9:05 నిమిషాలకు మంత్రి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు.ఉదయం 9.10 నిమిషాలకు జిల్లా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుంది.ఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు

# మల్లంపల్లి మండలానికి జెడి మల్లంపల్లి మండలం గా నామకరణం చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

**పోపా (పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్)**

**ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు**

**ఏళ్ళ మధుసూదన్ , చుంచు రమేష్ ,**





**ములుగు ప్రతినిధి జూన్ 01 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలోని ఈ మధ్యనే మండలంగా ఆవిర్భవించిన మల్లంపల్లి అనే మండల కేంద్రానికి కీర్తిశేషులు ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ మల్లంపల్లి వాస్తవ్యులు అయిన కుసుమ జగదీష్ పద్మశాలి పేరుతో మల్లంపల్లి మండలానికి జె డి మల్లంపల్లి మండలం అని నామ కరణంతో జీవో విడుదలైనందుకు పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ జగదీష్ తెలంగాణ ఉద్యమంలో అనేకమైన పోరాటాలు చేసి తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ ఆవిర్భావంలో ఒక కీలక పాత్ర పోషిస్తూ ఒక గొప్ప స్థాయికి ఎదిగి ములుగు జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్ గా అనేక సేవలు చేసి తన స్వగ్రామం అయిన మల్లంపల్లి గ్రామాన్ని ఒక మండల కేంద్రంగా చేయాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వానికి అనేకమైన ప్రతిపాదనలు పంపడం వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము మల్లంపల్లి గ్రామాన్నిమండలం గా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జీవో తెప్పించినందుకు మంత్రి సీతక్క కు,మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డికి పోపా (పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్ , చుంచు రమేష్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పక్షాన డాక్టర్ చందా మల్లయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అయిన డాక్టర్ కూరపాటి రమేష్ పద్మశాలి ప్రత్యేకమైనటు వంటి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా కొంకా వేంకటాద్రి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జూన్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** హెచ్.ఏ.ల్ హెచ్.ఏ.డబ్ల్యూ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు,అల్ ఇండియా హెచ్.ఏ.ల్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కొంకా వేంకటాద్రి జన్మదిన వేడుకలు ఆదివారం హెచ్.ఏ.ల్ లో ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ ఆఫీస్ లో జరిగిన జన్మదిన వేడుకలకు కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు పాల్గొని ఆయనకు శాలువాతో సత్కరించి పూలమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారికి గౌతమబుద్ధుడి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు,ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా,శ్రీని వాస్ బాబు, ఆఫీస్ సెక్రటరి సురేష్ బాబు,జాయింట్ సెక్రటరీలు డి.వెంకటపతి,నాగార్జున, వెంకటేష్, అజయ్,అబ్దుస్ షకూర్,శ్రీనివాస్,రాములు,వాహబ్,పరమేష్,జానీమస్తానీ భాస్కర్, పాల్గొన్నారు.

## చుండ్రు విపరీతంగా ఉందా.. ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి చాలు..!

ప్రస్తుత తరుణంలో చాలా మందిని జుట్టు సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాటిల్లో ప్రధానంగా చుండ్రు సమస్య కూడా ఒకటి. చుండ్రు వల్ల అనేక అవస్థలు పడుతున్నారు. నలుగురిలో ఉన్నప్పుడు చుండ్రు ఇబ్బందికి గురి చేస్తోంది. ప్రస్తుత తరుణంలో చాలా మందిని జుట్టు సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వాటిల్లో ప్రధానంగా చుండ్రు సమస్య కూడా ఒకటి. చుండ్రు వల్ల అనేక అవస్థలు పడుతున్నారు. నలుగురిలో ఉన్నప్పుడు చుండ్రు ఇబ్బందికి గురి చేస్తోంది. తల నిండా, భుజాలపై చుండ్రు పడుతుండడంతో నలుగురిలోకి వెళ్లాలన్నా కూడా చాలా మంది వెనుకడుగు వేస్తున్నారు. చుండ్రు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల ప్రధానంగా చుండ్రు వస్తుంది. ఇలా వస్తే ఒక పట్టాన చుండ్రు తగ్గదు. అయితే ఇందుకు ఖరీదైన చికిత్సలు అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలు చాలు. వీటిని పాటిస్తే చుండ్రును సమర్థవంతంగా తరిమికొట్టవచ్చు. అంతేకాదు శిరోజాలు ఒత్తుగా, దృఢంగా కూడా పెరుగుతాయి. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.యాపిల్ సైడర్ వెనిగర్..చుండ్రును తగ్గించేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ అద్భుతంగా పనిచేస్తుంది. ఇది కుదుళ్లు, జుట్టు పీహెచ్ స్థాయిలను సరిచేస్తుంది. చుండ్రుకు కారణం అయ్యే ఫంగస్ పెరగకుండా నిరోధిస్తుంది. జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందుకు గాను యాపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాల్లో తీసుకోవాలి. షాంపూ చేసిన తరువాత ఆ మిశ్రమాన్ని జుట్టు, కుదుళ్లకు తగిలేలా బాగా పట్టించాలి. జుట్టును సున్నితంగా మర్దనా చేయాలి. 5 నుంచి 15 నిమిషాలు ఆగిన తరువాత నీళ్లతో కడిగేయాలి. వారంలో కనీసం 2 సార్లు ఇలా చేస్తుంటే చుండ్రు నుంచి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది. అయితే ఈ మిశ్రమం కళ్లలో పడకుండా చూసుకోండి. యాపిల్ సైడర్ ను నేరుగా జుట్టుకు రాయకూడదు. నీళ్లలో కలిపి మాత్రమే వాడాలి.కొబ్బరినూనె..చుండ్రును తగ్గించడంలో కొబ్బరినూనె కూడా బాగానే పనిచేస్తుంది. కొబ్బరి నూనె జుట్టుకు సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రును తగ్గిస్తాయి. జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగేలా చేస్తాయి. 2 నుంచి 3 టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెను తీసుకుని జుట్టుకు బాగా మర్దనా చేయాలి. 1 గంట పాటు వేచి ఉండాలి. అనంతరం షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేస్తుంటే తప్పక ఫలితం కనిపిస్తుంది. టీ ట్రీ ఆయిల్ కూడా చుండ్రును తొలగించగలదు. టీ ట్రీ ఆయిల్ లోనూ యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రును తొలగిస్తాయి. మీరు వాడే షాంపూలో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి వాడవచ్చు. లేదా కొబ్బరినూనెలో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్‌ను కలిపి రాయవచ్చు. తరువాత కాసేపు ఆగి తలస్నానం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది.వేపాకులు.. వేపాకుల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. తలలో ఉండే దురదను, చుండ్రును తగ్గిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమాన్ని నేరుగా తలకు పట్టించాలి. 60 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో 2 సార్లు చేస్తే చుండ్రు తప్పక పోతుంది. అదేవిధంగా కలబంద గుజ్జు కూడా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రును, దాని కారణంగా వచ్చే దురదను తగ్గిస్తాయి. కొద్దిగా తాజా కలబంద గుజ్జును తీసుకుని జుట్టుకు నేరుగా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా చుండ్రు తగ్గిపోతుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను ఉపయోగించి చుండ్రు సమస్య నుంచి శాశ్వతంగా బయట పడవచ్చు.

## జలుబుతో అవస్థ పడుతున్నారా.. ఇంగ్లిష్ మెడిసిన్‌తో పనిలేదు.. ఈ ఇంటి చిట్కాలు చాలు..!

నిన్న మొన్నటి వరకు మాడు బద్దలు అయ్యే విధంగా ఎండలు విజృంభించాయి. రుతు పవనాల రాకతో వాతావరణం కాస్త చల్లబడింది. ఒక్కసారిగా సీజన్ మారింది. దీంతో చాలా మందికి సీజనల్ వ్యాధులు వచ్చేశాయి.నిన్న మొన్నటి వరకు మాడు బద్దలు అయ్యే విధంగా ఎండలు విజృంభించాయి. రుతు పవనాల రాకతో వాతావరణం కాస్త చల్లబడింది. ఒక్కసారిగా సీజన్ మారింది. దీంతో చాలా మందికి సీజనల్ వ్యాధులు వచ్చేశాయి. ముఖ్యంగా జలుబు చాలా మందిని ఇబ్బంది పెడుతోంది. ఉన్నట్లుండి వాతావరణం వేడి నుంచి చల్లగా మారేసరికి శరీరం దానికి తగినట్లు సర్దుకోవాల్సి ఉంటుంది. అందుకనే చాలా మందికి జలుబు చేస్తుంది. అయితే జలుబు చేస్తే అందుకు ఇంగ్లిష్ మెడిసిన్ వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే చాలా సహజసిద్ధంగా జలుబును తగ్గించుకోవచ్చు. అందుకు కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. ఈ చిట్కాలను పాటిస్తే జలుబు తగ్గుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటంటే..నిమ్మరసం, తేనె..జలుబు చేసిన వారు నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే జలుబు త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి రోజుకు 3 సార్లు తాగుతుండాలి. నిమ్మరసంలో ఉండే విటమిన్ సితోపాటు తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు జలుబుకు కారణం అయ్యే వైరస్‌లను నాశనం చేస్తాయి. దీంతో జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కఫం కూడా కరిగి బయటకు వస్తుంది. అదేవిధంగా చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీటిలో కాస్త తేనె కలిపి రోజుకు 3 పూటలా తాగవచ్చు. అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలు జలుబును తగ్గిస్తాయి.తులసి.. ఆయుర్వేదలో తులసి ఆకులకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. ఈ ఆకులు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తులసి ఆకుల్లో యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి జలుబును తగ్గిస్తాయి. తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లలో కాస్త మిరియాల పొడి కలిపి రోజుకు 3 సార్లు తాగుతుంటే జలుబు నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు జలుబును త్వరగా తగ్గిస్తాయి. దాల్చిన చెక్క లేదా దాని పొడిని కాస్త తీసుకుని నీటిలో వేసి మరిగించి తాగుతుంటే జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.అతి మధురం..అతి మధురం జలుబును తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. దీని వేరును కొద్దిగా తీసుకుని నీటిలో వేసి మరిగించి తాగుతుంటే జలుబు త్వరగా నయం అవుతుంది. కఫం కరిగి శ్వాస సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలు జలుబును తగ్గిస్తాయి. చికెన్ లేదా వెజటబుల్ సూప్‌ను రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాలు క్లియర్ అవుతాయి. ముక్కు దిబ్బడ, జలుబు తగ్గిపోతాయి. అలాగే నీళ్లను బాగా మరిగించి అందులో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసి ఆవిరి పడుతుండాలి. పూటకు ఒకసారి ఇలా చేస్తున్నా కూడా జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే జలుబు నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్, జూన్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల ఫాక్స్ సాగర్ కట్ట కింద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన హితాయ, బహుజన సుఖాయ అనే సిద్ధాంతంతో సామాన్యుల హక్కుల కోసం శ్రమించిన గొప్ప తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మహాత్మ బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మన్నె రాజు, ఫాక్స్ డైరెక్టర్ పరుష




శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, దుర్గారావు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, బలరాం రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, దుబాయ్ శ్రీను, ఆ సంఘం గౌరవాధ్యక్షులు శెట్టి ప్రకాష్, కోలుకుండ బస్వరాజ్, ఎస్. వీరశెట్టి, అధ్యక్షులు నాగరాజు గౌడ, కోశాధికారి అమరనాథ్, కార్యదర్శి రుద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. బసవ రాజు, సభ్యులు శరణ్, అవుటి రమేష్, సోమ శేఖర్ గౌడ్, ప్రభు లింగం, బస్వరాజు, శంకర్, ఎం.మల్లేశం, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయడం ద్వారా విధి నిర్వహణలో సంతృప్తిని పొందవచ్చు



### డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూన్ 01 , (పీపుల్స్ న్యూస్ ):** బాధితులకు న్యాయం చేయడం ద్వారా ప్రజల్లో అభిమానాన్ని, విధి నిర్వహణలో సంతృప్తిని పొందవచ్చునని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. రాష్ట్రంలోని వివిధ యూనిట్ల నుండి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో శనివారం డిజిపి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు పోలీస్ స్టేషన్ కి వస్తారని వారి ఇస్తున్న ఫిర్యాదులను నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు. వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్లలో బాధితులు అందజేస్తున్న ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. కేసుల సంఖ్య పెరుగుతుందేమో అనే సందేహాలు పెట్టుకోవద్దని కేసులు పెరిగినప్పటికీ పోలీసు అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఎవరూ ప్రశ్నించరని తెలిపారు. కేసులు నమోదు చేసిన తర్వాత దర్యాప్తులో వాస్తవాలను తెలుసుకొని బాధితులను రక్షించి నిందితులకు శిక్ష పడలే చేయాల నే క్రిమినల్ జస్టిస్ సిస్టం ను పాటించాలని తద్వారా ఉత్తమ పోలీస్ అధికారులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. బాధితులకు సరైన న్యాయం జరగనప్పుడు మాత్రమే వారు వివిధ రకాల వ్యక్తులు దగ్గరికి వెళ్లి తిరిగి పోలీస్ స్టేషన్ కే సిఫారసులు తీసుకొస్తారని ముందుగానే అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు పౌర ఆధారిత పోలీసింగ్ చేయడం ద్వారా ప్రజలకు మేలు చేయవచ్చని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలు హైదరాబాదులో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయని భావించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని, కాలక్రమేనా హైదరాబాద్ మహానగరం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభవం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల వారు, మహిళలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి సక్రమంగా పనిచేసేలా శాంతి భద్రతలను కాపాడాలని డిజిపి అన్నారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా ఇటీవల పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించినప్పుడు దాదాపు పది పోలీస్ స్టేషన్లో 100 శాతం ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. పది పోలీస్ స్టేషన్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు సాధ్యమైనప్పుడు ఇతరులకు ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడు ఫిర్యాదులు నూరు శాతం సంతృప్తి వ్యక్తం చేస్తారని ఆయా ఫలితాలను క్యూఆర్ కోడ్ ద్వారా ఇతర ఏజెన్సీల ద్వారా తాము సమీక్షిస్తామని డిజిపి వెల్లడించారు. మహిళా పోలీస్ సిబ్బంది సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో శాంతి భద్రతల అడిషనల్ డీజీపీ మహేశ్ ఎం భగవత్ మాట్లాడుతూ



స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును సమీక్షించేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ ఉపయోగపడుతుందని, ఫిర్యాదుదారులకు క్యూఆర్ కోడ్ పట్ల అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. రానున్న బక్రీద్ పండగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా అరికట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి గాని ఇతర జిల్లాల నుండి గాని వచ్చేవాటిపై నిఘా పెట్టాలని సూచించారు. గోవుల రక్షణ పేరిట ఇతరులు సమాచారం ఇస్తే తీసుకోవాలని , పరిస్థితులు వారి చేతిలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు. అరికట్టేందుకు కొత్త క్రిమినల్ చట్టాల్లో ఉన్న సెక్షన్లను నమోదు చేయడం ద్వారా యూనిట్ ఆఫీసర్ల నుంచి ప్రతిపాదనలను పంపి అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను కేంద్రాలను మూసివేయాలన్నారు. తద్వారా రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజి రమణ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలో చక్కటి లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతరం కృషి చేయాలి

### డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూన్ 01 , (పీపుల్స్ న్యూస్ ) :** బాల్యంలో చక్కటి లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతరం కృషి చేయాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. హైదరాబాదులోని పలు ప్రాంతంలో ఉన్న బస్తీలలో ఉన్న పేద విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఎంపికైన సందర్భంగా వారి అభినందన కార్యక్రమం డిజిపి కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిజిపి మాట్లాడుతూ అక్షయ విద్య ఫౌండేషన్ బస్తీ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థులకు విలువైన సేవ చేస్తుందని ప్రశంసించారు. అక్షయ విద్య ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వినియోగించుకుని బస్తీలో ఉన్న పేద విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశించారు. ఇప్పుడు ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ లక్ష్యాల కోసం కృషిచేసి సాధించిన వారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అక్షయ విద్య అందిస్తున్న ఉచిత విద్యను నేర్చుకొని సత్ప్రవర్తనతో ఉత్తమ వ్యక్తులుగా ఎదగాలన్నారు. భారతదేశం ప్రస్తుతం అతిపెద్ద నాలుగవ ఆర్థిక దేశంగా ఎదిగిందని ,



తెలంగాణ రాష్ట్రం కూడా అభివృద్ధి సాధించిందని అన్నారు. అందరూ చిత్తశుద్ధితో కృషి చేస్తే పురోగతి సాధిస్తారని, మనం ఏ రకమైన ఆలోచనలతో ఉంటే ఆ రకంగా రూపుదిద్దుకుంటామని అభిప్రాయపడ్డారు. విద్యార్థులుగా మీరు కష్టపడితే భవిష్యత్తులో ఉన్నతాధికారులు, డాక్టర్లు, న్యాయవాదులు వంటి స్థాయిలు పొందవచ్చనీ, ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ రకమైన సేవా కార్యక్రమాలకు పొలిస్ శాఖ



సహకరిస్తుందని, ఐజిపి ఎం.రమేష్ ఈ సంస్థతో ఇప్పటికే అనుబంధంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను డిజిపి అభినందించారు. ఐజిపి ఎం రమేష్, జి అరుంధతి రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్ జనార్ధన్, టి .వరప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలను ఎవరు ఎక్కువగా తాగకూడదో తెలుసా?

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది.అందుకే ప్రతి ఒక్కరూ కనీసం రోజులో ఒక్కసారైనా గ్లాస్ పాలు తాగాలని చెబుతారు వైద్యులు. అయితే పాలు ఆరోగ్యానికి చాలా మంచివే అయినప్పటికీ కొంత మంది మాత్రం అస్సలే తాగకూడదంట. వారు ఎవరో? ఎందుకు తాగకూడదో తెలుసుకుందాం.పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే ప్రతి ఒక్కరూ కనీసం రోజులో ఒక్కసారైనా గ్లాస్ పాలు తాగాలని చెబుతారు వైద్యులు. అయితే పాలు ఆరోగ్యానికి చాలా మంచివే అయినప్పటికీ కొంత మంది మాత్రం అస్సలే తాగకూడదంట. వారు ఎవరో? ఎందుకు తాగకూడదో తెలుసుకుందాం.పాలల్లో అనేక పోషకాలు ఉంటాయి. అంతే కాకుండా పాలల్లో %డీ2, డీ12, ఱ,ౠ%, కాల్షియం, కేలరీలు, కొవ్వు, సోడియం,మెగ్నీషియం, వంటివి అనేకం ఉంటాయంట. అందువలన చిన్న వారి నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ పాలు తాగాలని చెబుతారు.ఇక పోషకాల గని అయినప్పటికీ పాలు అందరికీ మంచివి కావు. కొంత మందికి పాలు తాగడం వలన అనేక సమస్యలు వస్తుంటాయి. కొందరికి పాలు తాగిన తర్వాత దగ్గు లేదా గొంతులో నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయంట. అంతే కాకుండ కడుపు నొప్పి, తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోయినా అటువంటి వారు పాలకు దూరం ఉండాలంటున్నారు నిపుణులు.5అలాగే కొంత మందికి పాల అలెర్జీ ఉంటుంది. అలాంటి వారు కూడా పాలు అస్సలే తాగకూడదంట. దీని వలన సమస్య మరితంత తీవ్రతరం అయ్యే ఛాన్స్ ఉంటుంది. అలాగే, శ్వాస కోశ సమస్యలు, దగ్గు వంటి సమస్యలతో బాధపడే వారు కూడా పాలు తాగకూడదంట. కొందరికి పాలు తాగితే మొహంపై మొటిమలు ఏర్పడుతాయి. అయితే పాలలోని హార్మోన్ల వలన ఈ సమస్యలు తలెత్తుతాయి.



అటువంటి వారు పాలకు చాలా దూరం ఉండటం మంచిదంట. అంతే కాకుండా,జీర్ణ సమస్యలు ఉన్నవారు కూడా పాలకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# ఈ చపాతీలు తింటే ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

పాతకాలం నుంచే మన దేశీయ వంటకాల్లో రాగి పిండికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైన ఈ ఆహార పదార్థం అనేక పోషక విలువలతో నిండి ఉంటుంది. ముఖ్యంగా శక్తి, సహజ పోషణను ఆశించే వారికి రాగి పిండి ఉత్తమమైన ఎంపికగా నిలుస్తుంది.ప్రతిరోజూ శరీరానికి అవసరమైన ప్రోటీన్ ను పొందాలనుకుంటే.. రాగితో తయారైన చపాతీలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలో ప్రోటీన్ శాతం మంచి స్థాయిలో ఉండటం వలన కండరాల అభివృద్ధికి సహాయపడుతుంది. రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవాలనుకునే వారు రాగి చపాతీలను తినడం అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే ఇవి తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటంతో రక్తంలో చక్కెర స్థాయి అకస్మాత్తుగా పెరగకుండా ఆపుతాయి.ఉదయాన్నే రాగి చపాతీని తీసుకుంటే శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ఇవి ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం అయ్యేలా చేయడం వల్ల ఆకలి త్వరగా కాకుండా ఉంటుంది. దీని వల్ల మీరు రోజువారీగా తక్కువ కేలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇలా బరువును నియంత్రించుకోవడానికి ఇది చాలా సహాయపడుతుంది.రాగి పిండిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన చర్మానికి నెమ్మదిగా మెరుపు వస్తుంది. చర్మంలోని మలినాలను తొలగించడంలో ఇవి సహాయపడతాయి. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది.ఐరన్, జింక్ వంటి ఖనిజాలు కూడా రాగిలో చాలా ఎక్కువగా ఉండటం వలన జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది తోడ్పడుతుంది.జుట్టు రాలడం, పొడి జుట్టు సమస్యలు ఉన్నవారికి ఇది సహాయకారి.రాగి పిండి తినే అలవాటు ఉన్నవారిలో ఎముకల బలాన్ని పెంచే కాల్షియం సరిపడా అందుతుంది. ఎముకల దృఢత్వానికి ఇది అవసరమైన సహాయాన్ని అందిస్తుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే చాలా మంచిదిఈ పిండిలో ఫైబర్ మోతాదు అధికంగా ఉండటంతో జీర్ణవ్యవస్థ సజావుగా పని చేస్తుంది.

# బీజేపీకి మరో మంత్రి పదవి చంద్రబాబుపై ఢిల్లీ పెద్దల ఒత్తిడి



**ఢిల్లీ:**కూటమి ప్రభుత్వంలో మరో బెర్త్ కోసం బీజేపీ పెద్దలు స్కెచ్ వేస్తున్నారా? అన్న అనుమానాలు ఎక్కువవుతున్నాయి. ప్రస్తుతం చంద్రబాబు మంత్రివర్గంలో ఒక బెర్త్ దక్కించుకున్న బీజేపీ.. మరో పదవి కావాలంటూ ఇటీవల ఇండెంట్ పెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అన్నివిధాలా సహకరిస్తున్న తమకు సముచిత స్థానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఢిల్లీ పెద్దలు ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే బీజేపీ పెద్దల ప్రతిపాదనలను టీడీపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో రెండింటిని తీసుకున్న బీజేపీ మళ్లీ మంత్రి పదవిని కోరడం కరెక్టు కాదని టీడీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే సీఎం చంద్రబాబు ఏమంటారోనన్న భయంతో ఈ విషయంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడటం లేదు.రాష్ట్ర మంత్రివర్గంలో మరో పదవి కావాలంటూ కమలం పార్టీ పెద్దలు ప్రతిపాదించడం టీడీపీ ఆశావహుల్లో గుబులు రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కోసం ఎమ్మెల్యే పదవులను త్యాగం చేస్తే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పదవులతోపాటు రాజ్యసభ స్థానాలను వదులుకోవాల్సివస్తుండటంపై టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు. రాష్ట్రంలో కూటమి పార్టీలకు 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఎన్నికల ముందు చివరి క్షణంలో కూటమి కట్టిన బీజేపీ పది సీట్లు దక్కించుకుంది. అప్పటికే ఎమ్మెల్యే సీట్లు ప్రకటించినా, బీజేపీ కోసం వెనక్కి తగ్గి పది సీట్లు కేటాయించింది టీడీపీ. ఇందులో 8 సీట్లు గెలిచి ఒక మంత్రి పదవిని తీసుకుంది బీజేపీ. అయితే ఏడాది కిందట తమకు మంత్రి పదవులు కన్నా రాజ్యసభ స్థానాలు ఎక్కువ ఇవ్వాలని కోరిన కలమం పెద్దలు ఇప్పుడు మడతపేచీ పెడుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఏడాదిలో రెండు రాజ్యసభ స్థానాలు తీసుకున్న బీజేపీ.. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో మరో పదవి కేటాయించాలని కోరుతుండటమే చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం చంద్రబాబు మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. నిబంధనల ప్రకారం మరోకరికి మంత్రిగా అవకాశం ఇవ్వొచ్చు. ఈ పదవి ఇప్పటికే జనసేన నేత నాగబాబుకు రిజర్వు చేశారు. నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటానని ఆర్నెల్ల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగినా నాగబాబు పేరు ఉంటుందని అంటున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాకముందే పునఃవ్యవస్థీకరణ అంటే సబబు కాదన్న ఆలోచనతో ఇన్నాళ్లు వేచిచూశారని అంటున్నారు. ఇక మరో 11 రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తవుతుంది. దీంతో వచ్చేనెలలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందంటున్నారు.వచ్చేనెలలో జనసేన నేత నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటారని, ఈ విషయాన్ని ఢిల్లీ పెద్దలకు సీఎం చంద్రబాబు ఇప్పటికే చెప్పారంటున్నారు. అయితే నాగబాబుతోపాటు మరో బీజేపీ ఎమ్మెల్యేను మంత్రిని చేయాలని కమలం పెద్దాలు ప్రతిపాదించారని చెబుతున్నారు. ప్రస్తుత మంత్రుల్లో పనితీరు ఆధారంగా ముగ్గురిని తొలగించే అవకాశం ఉన్నందున వారి స్థానంలో తమకు ఓ మంత్రి పదవి ఇవ్వాలని కమలం నేతలు కోరడంతో టీడీపీ నేతలు షాక్ తిన్నారని అంటున్నారు. ప్రస్తుత మంత్రుల్లో ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ముగ్గురికి ఉద్వాసన ఉంటుందని చెబుతున్నారు. ఏడాదిగా వారి పని తీరుపై సీఎం అసంతృప్తితోనే ఉన్నారంటున్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు నేరుగా వారితో మాట్లాడినా, పరిస్థితిలో మార్పులేదని చెబుతున్నారు. అదేసమయంలో బీజేపీ నేత సత్యకుమార్ యాదవ్ పనితీరుపై చంద్రబాబు సంతృప్తిగా ఉన్నందున ఆయనను మెప్పించేలా మరో నేత కూడా పనిచేస్తారని ఢిల్లీ పెద్దలు సీఎం చంద్రబాబుతో అన్నట్లు చెబుతున్నారు. అయితే దీనిపై చంద్రబాబు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్న ప్రచారం జరుగుతోంది. కానీ, టీడీపీ నేతలు మాత్రం బీజేపీ ప్రతిపాదనపై ఆందోళన చెందుతున్నారని అంటున్నారు.


# మళ్లీ ట్రోలర్లకు చిక్కిన ఆళ్ల ఈ సారి స్కూటీని వాడేసిన మాజీ ఎమ్మెల్యే

**గుంటూరు:**రాజకీయంగా విలక్షణంగా కనిపించాలని కోరుకునే నేతల్లో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి ముందుంటారు. టీడీపీ యువనేత, రాష్ట్రమంత్రి నారా లోకేశ్ రాజకీయ ప్రత్యర్థిగా రాష్ట్రమంతా పాపులారిటీ సంపాదించిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల అంతకుమించి చేసే విన్యాసాలతో సోషల్ మీడియా ట్రోలర్లకు మంచి కంటెంట్ ఇస్తుంటారు. ఎమ్మెల్యేగా ఉంటూ సొంతంగా వ్యవసాయ పనులు చేస్తున్నట్లు ఫొటోలకు ఫోజులివ్వడమే కాకుండా మంగళగిరి మహర్షిగా ప్రచారం చేసుకోవడం ఆళ్ల ప్రత్యేకం. ఇక టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో నిందితుడిగా పోలీసు విచారణ ఎదుర్కొంటున్న ఆళ్ల.. సీఐడీ కార్యాలయానికి తాను హాజరయ్యే సమయాన్ని ప్రచార అవకాశంగా మార్చుకున్నారని సోషల్ మీడియాలో ప్రచారం అవుతోంది.టీడీపీ కార్యాలయంపై దాడి సమయంలో మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్లను సిఐడీ పోలీసులు నిందితుల జాబితాలో చేర్చారు. దీంతో శనివారం గుంటూరులో జరిగిన విచారణకు ఆయన హాజరయ్యారు. అయితే ఆ



సమయంలో ఆయన స్కూటీపై రావడంపై చూసిన వారు ఆ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సొంత కార్లు ఉన్నా, స్కూటీపై డ్రైవర్ తో వచ్చారంటూ ఆళ్లపై ట్రోలింగ్ చేస్తున్నారు సోషల్ యాక్టివిస్టులు. ఇక అంతకు ముందు కూడా ఆయన సోషల్ మీడియా కార్యకర్తలకు మంచి కంటెంట్ గా ఉపయోగపడేవారని అంటున్నారు.ఎమ్మెల్యేగా ఉంటూ పొలం పనులు చేయడం ఆళ్ల ప్రత్యేకతగా వైసీపీతోపాటు ఆయన అనుచరులు ప్రచారం చేస్తారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాలకు రైలులో ప్రయాణిస్తారని, రూ.కోట్ల ఆస్తి ఉన్నా చేతిలో చిన్న సంచితో చాలా సింపుల్ గా కనిపిస్తారని ఆయన అనుచరులు చెబుతారు. దీనిపై సోషల్ మీడియా లోపెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంటారు. మంగళగిరి మహర్షి అంటూ ఆయన అనుచరులు.. కరకట్ట.. క...సన్ అంటూ ఆయన ప్రత్యర్థులు పోస్టులు పెడుతుంటారు. ఇక తాజాగా కూడా ఆయన స్కూటీపై రావడాన్ని భిన్నరకాలుగా వైరల్ చేస్తున్నారు.మంగళగిరి కార్యాలయంపై దాడి కేసులో విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల కీలక వ్యాఖ్యలు చేశారు. దాడి జరిగిన విషయం తనకు తెలియదని చెప్పారు. ఆ సమయంలో తాను మంగళగిరిలో లేనని వెల్లడించారు. దాడికి సంబంధించిన సీసీ పుటేజీలో తాను ఎక్కడా లేనన్నారు. ఈ కేసులో విచారణకు హాజరైన వారిలో ఏ ఒక్కరూ తన పేరు చెప్పి ఉండరన్నారు. రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పేలుళ్లకు యత్నం తెరపైకి షాకింగ్ విషయాలు



**విజయనగరం:**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న విజయనగరం ఐ.ఎస్.ఐ.ఎస్. ఉగ్రమూలాల కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా... రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పలు చోట్ల ట్రయల్ బ్లాస్ట్ లు జరిపి, ఆ వీడియోలను విదేశాల్లోని హ్యాండ్లర్లకు పంపించి, దేశవ్యాప్తంగా బాంబు పేలుళ్లకు కావాల్సిన నిధుల్ని సమకూర్చుకునేందుకు విజయనగరం వాసి సిరాజ్ ఉర్ రెహ్మాన్ కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. అవును... తెలుగు రాష్ట్రాల్లో ముందుగా ట్రయల్ బ్లాస్ట్ లు చేసి, వాటిని చూపించి, దేశవ్యాప్తంగా బ్లాస్ట్ లు చేయడానికి నిధుల్ని సమకూర్చుకునేందుకు సిరాజ్ కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలిందనే విషయం ఇప్పుడు సంచలనంగా మారింది. దీనికోసం "గజ్వా–ఈ–హింద్" పేరిట భారత్ పై యుద్ధమే లక్ష్యంగా అల్–హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (అహిం) సంస్థను అతను ఏర్పాటు చేసినట్లు వెల్లడైంది.ప్రధానంగా మత ఛాందసవాదం, తీవ్రవాద భావజాలం కలిగిన 50 మంది వరకూ ఈ సంస్థలో క్రియాశీలకంగా ఉన్నట్లు తేలగా.. అహింసను మరింతగా విస్తరించేందుకు ఇప్పటికే కేంద్ర కమిటీతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల కమిటీలను నియమించిన సిరాజ్... దాన్ని గుజరాత్, రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ కు విస్తరించే పనిలో ఉన్నట్లు వెల్లడైంది!ఈ రిక్రూట్ మెంట్లే కాదు.. అహిం సంస్థను మరింత విస్తరించేందుకు, తద్వారా పెద్ద ఎత్తున పేలుళ్లు జరపడానికి భారీగా నిధులు అవసరమని సిరాజ్ భావించాడు. ఈ సమయంలో విదేశాల్లో ఉంటూ నిత్యం భారత్ పై విద్వేషాన్ని రగిల్చే పలువురితో ఎండ్ టు ఎండ్ ఎన్ క్రిప్టెడ్ యాప్ ల ద్వారా టచ్ లోకి వెళ్లాడు. ఈ క్రమంలోనే ఇద్దరు వ్యక్తులు సిరాజ్ కు పరిచయమయ్యారు.ఇందులో భాగంగా... పాకిస్థాన్ లో నివసిస్తున్న బీహార్ వాసి అబూత్ హాలేం తో పాటు ఆఫ్ఘనిస్తాన్ లో ఉంటున్న పాకిస్థాన్ వాసి మసూబ్ అలీఖాన్ షేక్ లు పరిచయమయ్యారు. ఈ క్రమంలో తాము చెప్పినట్లు చెస్తే నిధులు సహా ఏమి కావాలన్నా సమకూరుస్తామని సిరాజ్ కు వారు భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే.. అవసరమైతే అవసరమైన ఆయుధాలను నేపాల్ సరిహద్దుల్లో అందిస్తామని వారు సిరాజ్ కు చెప్పారని అంటున్నారు. దీంతోపాటు.. బాంబులు తయారుచేయడం, పేలుళ్లు ఎలా జరపడం వంటి అంశాలపై డాక్యుమెంట్లను పంపించారు. ఈ నేపథ్యంలోనే వారి ఆదేశాలకు అనుగుణంగా ట్రయల్ బ్లాస్ట్ లు చేయాలని భావించి.. దానికి అవసరమైన సామాగ్రిని సమకూర్చుకుంటున్నాడట. సరిగ్గా ఈ సమయంలోనే ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం (సీఐ సెల్) సమాచారం మేరకు విజయనగరం పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.ఇక, బీటెక్ మెకానికల్ చదివిన సిరాజ్.. ఇంప్రువైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ)ల తయారీపై దృష్టి సారించాడని.. దీనికి లిఫ్ట్ మెకానిక్ గా పనిచేసిన అనుభవం ఉన్న సయ్యద్ సమీర్ తో కలిసి వీటి తయారీకి సన్నాహాలు చేశాడని చెబుతున్నారు. ఈ పేలుళ్లతో ఎక్కువ ప్రాణనష్టం కలిగించాలని భావించిన అతడు.. బేరింగ్ బాల్స్ ను పేలుడు పదార్థాలతో వాడాలనుకున్నాడు.ఈ పేలుళ్లకు పాల్పడేందుకు అనువైన ప్రదేశాల కోసం ఒడిశాలోని బ్రహ్మాపుర మొదలుకుని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతో పాటు హైదరాబాద్ లోనూ సిరాజ్ అన్వేషించినట్లు దర్యాప్తులో తేలిందని అంటున్నారు.


# ఆమె అవినీతి పాపం.. రిటైర్ అయ్యే రోజు పండింది

**తమిళనాడు :**ఎంత తప్పించుకు తిరిగినా.. చేసిన తప్పునకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న వాదనకు నిలువెత్తు రూపంగా తమిళనాడులో తాజాగా చోటు చేసుకున్న ఘటనను చెప్పాలి. విపరీతమైన అవినీతిని మూటకట్టుకోవటమే కాదు.. తప్పుడు పనులు చేయటంలో ఆమెకు ఆమే సాటి అన్నట్లుగా వ్యవహరించే మహిళా అధికారి ఒకరు రిటైర్మెంట్ రోజున సస్పెండ్ అయిన సంచలన ఘటన చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే..తమిళనాడులోని తెన్కాశి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యురాలిగా పని చేసే శ్రీపద్మావతి కాసుల కక్కుర్తి ఎంత ఎక్కువ అంటే.. తెలిసినోళ్లంతా ఆశ్చర్యంతో నోరెళ్లబెడతారు. చివరకు ఆకుకూర కట్ట కొనుగోలు విషయంలోనూ అవినీతికి పాల్పడటం గమనార్హం. రూ.25 విలువ చేసే ఆకుకూర కట్టను రూ.80చొప్పున కొన్నట్లుగా తప్పుడు లెక్కలు చూపించేవాళ్లు.అయితే.. ఆమె అత్యాశ ఎక్కువ కాలం బయటకు రాకుండా ఉండలేదు. ఆమె తప్పుడు పనులు




వెలుగు చూశాయి. ఇదిలా ఉండగా.. కొద్ది నెలల క్రితం తెన్కాశి ఆసుపత్రి నుంచి ఆమె తూత్తుకూడి ప్రభుత్వ ఆసుపత్రి పాలనా అధికారిగా బదిలీ అయ్యారు. శనివారం ఆమె రిటైర్ కావాల్సి ఉండగా..ఆమె మీద వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేస్తూ షాకింగ్ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీనికి బలమైన కారణం లేకపోలేదు.తాజాగా బదిలీ మీద వచ్చిన సందర్భంగా.. ఆమె గతంలో పని చేసిన చోటు నుంచి ఎలాంటి ఆరోపణలు లేవన్న ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని తూత్తుకూడి అధికారులు ఆమెను కోరారు. అయితే.. గతంలో పని చేసిన చోట ఆమె మీద ఆరోపణలు ఉన్న నేపథ్యంలో.. అక్కడి నుంచి నో డ్యూస్ సర్టిఫికేట్ తెచ్చే వీలు లేకపోవటంతో.. నకిలీ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించారు. ఆమె ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తూత్తుకూడి వైద్యాధికారులు క్రాస్ చేశారు. ఈ సందర్భంగా శ్రీపద్మావతి తప్పుడు పత్రాన్ని సమర్పించారన్న విషయం వెలుగు చూసింది. దీంతో.. ఆమెపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో రిటైర్ అయ్యే రోజునే సస్పెండ్ అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. చేసిన పాపాలు కదా?

# అక్కడ వైసీపీకి ఇన్‌చార్జ్ కరువయ్యారే



**గుంటూరు :**ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసిపి గత ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోయింది. పార్టీ ఓటమి తర్వాత చాలామంది నాయకులు కండువాలు మార్చేశారు. ఇదిలా ఉంటే గుంటూరు పార్లమెంటు పరిధిలోని ఒక నియోజకవర్గ మాత్రం జగన్‌కు కొరకరాని కొయ్యగా మారింది. ఆ నియోజకవర్గంలో ఇప్పటివరకు జగన్ వైసీపీ జెండా ఎగరవేయలేకపోయారు. జగన్ పార్టీ పెట్టాక జరిగిన అన్ని ఎన్నికలలో అక్కడ వైసిపి చిత్తుచిత్తుగా ఓడిపోతూ తెలుగుదేశం జెండా ఎగురుతుంది.అలాంటి చోట ఇప్పుడు వైసీపీ ఇన్చార్జిని నియమించుకోలేక సతమతమవుతోంది. ఆ నియోజకవర్గమే గుంటూరు వెస్ట్. ఈ నియోజకవర్గంలో పార్టీకి నాయకుల కొరత లేదు. గత ఎన్నికలలో ఇక్కడి నుంచి పోటీ చేసి ఓడిపోయారు మాజీ మంత్రి విడుదల రజిని. తర్వాత అధిష్టానం ఆమెను ఆమె సొంత నియోజకవర్గం చిలకలూరిపేట సమన్వయకర్తగా పంపింది. అదే సమయంలో సత్తెనపల్లి ఇన్చార్జిగా ఉన్న మరో మాజీ మంత్రి అంబటి రాంబాబును గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడుగా ప్రకటించారు జగన్.రజిని వెళ్లిపోయాక గుంటూరు పశ్చిమ ఇన్చార్జిగా ఎవరిని నియమించలేదు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో సమన్వయకర్తలేని ఏకైక నియోజకవర్గం గుంటూరు వెస్ట్ మిగిలిపోయింది. జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ గుంటూరులోనే రాజకీయం చేస్తున్న రాంబాబునే పశ్చిమ ఇన్చార్జిగా ప్రకటిస్తారని.. అందుకే ఖాళీగా ఉంచారన్న ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది. కానీ రోజులు... నెలలు గడుస్తున్నా రాంబాబుకు ఆ పదవి ఇవ్వటం లేదు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి,

## లవర్ ఇచ్చిన గిఫ్టులను టిండర్‌కు ఇచ్చేయండి బ్రేకప్ బాధ నుంచి ఇలా బయటపడండి




**హైదరాబాద్ :**లవ్ ఫెయిల్ అయినప్పుడు చాలా మంది తమ మాజీ ప్రియుల జ్ఞాపకాల నుంచి బయటపడలేక తీవ్రంగా బాధపడు తుంటారు. ఏదో కోల్పోయినట్లు ఎమోషనల్ అవుతుంటారు. అలాంటి వారికి కాస్త ఉపశమనం అందించేందుకు ప్రముఖ డేటింగ్ యాప్ 'టిండర్' ఒక వినూత్నమైన నిర్ణయం తీసుకుంది. మాజీ ప్రేమికులు ఇచ్చిన బహుమతులు, వారికి సంబంధించిన వస్తువులను దూరంగా పారేసి, ఆ బాధ నుంచి బయటపడేలా సహాయం చేసేందుకు సిద్ధమైంది.ఇందుకోసం ముంబైలో టిండర్ 'డిస్పోజల్ ట్రక్' అనే ప్రత్యేక వాహనాన్ని ప్రవేశపెట్టింది. ఈ ట్రక్ మాజీ ప్రేమికులకు చెందిన వస్తువులను సేకరించి, వారికి కాస్త రిలీఫ్ అందిస్తుంది. 'మూవ్ ఆన్' క్యాంపెయిన్‌లో భాగంగా టిండర్ ఈ ఆలోచనను అమలు చేస్తోంది. ప్రేమ లేఖల నుంచి మాజీ ప్రియుల హూడీలు, ఫోటోల వరకు ఎలాంటి జ్ఞాపకాలను అయినా ఈ ట్రక్‌లో పారేయవచ్చు.ఇది కేవలం వస్తువులను పారేయడం మాత్రమే కాదు, మానసికంగా ఆ బంధం నుంచి బయటపడటానికి ఒక సంకేతాత్మక చర్యగా టిండర్ భావిస్తోంది. "గతంలో ఎదురైన బాధను వదిలేసి, కొత్త ఆరంభాల వైపు అడుగు వేయండి" అనే సందేశాన్ని ఈ 'డిస్పోజల్ ట్రక్' ద్వారా టిండర్ ఇస్తోంది. ఈ వినూత్నమైన ప్రచారం సోషల్ మీడియాలో కూడా తెగ వైరల్ అవుతోంది. ఇది బ్రేకప్‌ల తర్వాత మానసిక ఆరోగ్యం, స్వీయ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే యువత ఆలోచనలకు అద్దం పడుతోంది.

# భూమిపై క్యాన్సర్ రాని ఒకే ఒక జంతువు ఏనుగు



**హైదరాబాద్ :**ఈ పేరు వింటేనే చాలా మంది గుండెల్లో దడ పుడుతుంది. మనుషులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న ఈ మహమ్మారి, కొన్ని జంతువులలో మాత్రం చాలా అరుదుగా వస్తుంది. అందులో ఒకటి భూమ్మీద అతిపెద్ద క్షీరదం అయిన ఏనుగు. ఇంత పెద్ద శరీరంతో ఎక్కువ కాలం జీవించే ఏనుగులకు క్యాన్సర్ ఎందుకు రాదు అనేది శాస్త్రవేత్తలను ఎప్పటినుంచో ఆకర్షిస్తున్న ప్రశ్న. దీనికి కారణం అనే ఒక ప్రత్యేక జన్యువే అని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ పరిశోధనలు మానవుల్లో క్యాన్సర్ చికిత్సకు కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి.సాధారణంగా, మానవులలో ఈ జన్యువు యొక్క ఒక కాపీ మాత్రమే ఉంటుంది. దీనిని 'ట్యూమర్ సప్రెసర్ జీన్' లేదా 'జీనోమ్ గార్డియన్' అని పిలుస్తారు. అంటే, ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటుంది. అయితే, ఏనుగులలో ఈ జన్యువు కాపీలు ఏకంగా 20 వరకు ఉంటాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇదే ఏనుగులకు క్యాన్సర్ రాకుండా కాపాడుతుందని వారు చెబుతున్నారు.ఎలా పనిచేస్తుంది?దెబ్బతిన్నప్పుడు కణ విభజనను వెంటనే ఆపేస్తాయి. క్యాన్సర్ కణాలు పెరగకుండా నియంత్రిస్తాయి. దెబ్బతిన్న లేదా ప్రమాదకరమైన కణాలు క్యాన్సర్‌గా మారకముందే అవి స్వయంగా నశించిపోయేలా (సెల్ఫ్–డిస్ట్రక్ట్ లేదా అపోప్టోసిస్) చేస్తాయి. మానవులలో ఈ జన్యువు ఒక్క కాపీ మాత్రమే ఉండటం వల్ల, కొన్నిసార్లు దెబ్బతిన్న కణాలను ఇది నియంత్రించలేకపోవచ్చు. కానీ ఏనుగులలో ఈ 20 కాపీలు కలిసికట్టుగా పనిచేసి, కణాల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తాయి. ఏ మాత్రం తేడా వచ్చినా, వెంటనే చర్యలు తీసుకుంటాయి.'పీటోస్ పారడాక్స్', మానవ చికిత్సపై ప్రభావంసాధారణంగా శరీరంలో కణాల సంఖ్య పెరిగే కొద్దీ, క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉండాలి. ఈ సిద్ధాంతాన్ని 'పీటోస్ పారడాక్స్' అంటారు. కానీ ఏనుగులు, తిమింగలాలు వంటి పెద్ద జంతువులకు ఇది వర్తించదు. ఈ అద్భుతమైన క్యాన్సర్ నిరోధక శక్తి వెనుక జన్యువులే కీలక పాత్ర పోషిస్తున్నాయని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ఏనుగులలో జన్యువులు ఎలా పనిచేస్తాయి అనే దానిపై లోతైన అధ్యయనాలు చేయడం ద్వారా, మానవులలో క్యాన్సర్ చికిత్సకు, నివారణకు కొత్త మార్గాలను కనుగొనవచ్చని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ పరిశోధనలు క్యాన్సర్‌కు ఒక విప్లవాత్మక పరిష్కారాన్ని చూపవచ్చు.

# మొదలైన మూడు నెలల రేషన్ జాతర



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రజలు నేటినుంచి పండుగ చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు నెలల బియ్యాన్ని నేటి నుంచి పంపిణీ చేయనుండడంతో సామాన్య ప్రజలు పండుగ చేసుకునే పరిస్థితి ఉంది. కేంద్రప్రభుత్వం వర్షాకాలం నేపథ్యంలో, వాతావరణ ప్రతికూల పరిస్థితులతో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేష న్ బియ్యాన్ని, సరుకులను ఒకేసారి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అందుకు సన్నద్ధమైన పౌరసరఫరాల శాఖ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆ మేరకు ఏర్పాట్లు చేసింది.వర్షాకాలం అలెర్ట్ అయిన కేంద్రంజిహెచ్ఎంసి తోపాటు రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాలలో ఫోర్టిఫైడ్ రైస్ తో పాటు పంచదార, గోధుమలు కూడా రేషన్ దుకాణాలలో పంపిణీ చేయడానికి సిద్ధమైంది. వచ్చే మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యంతో పాటుగా గోధుమలు, పంచదార నేటినుంచి రేషన్ డీలర్లు ఇవ్వనున్నారు. ఈసారి ముందస్తుగా నైరుతి రుతుపవనాలు రావడం, ఇప్పటికి అనేక రాష్ట్రాలలో భారీ వర్షాలు కురవడం వంటి అనేక ఘటనలతో కేంద్ర ప్రభుత్వం అలెర్ట్ అయింది.వర్షాకాలం రవాణా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఇవ్వనున్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ మేరకు సన్నాహాలు చేసుకుని సన్న బియ్యాన్ని ఇవ్వడానికి ఏర్పాట్లు చేసుకుంది.మూడు నెలల రేషన్ పంపిణీకి రేషన్ షాపుల్లో ఏర్పాట్లుప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడానికి రేషన్ షాపుల్లో ఏర్పాట్లు చేశారు. ఒకే నెలలో మూడు నెలల సరుకులు పంపిణీ చేయవలసిన తమ మీద పని భారం పడుతుందని రేషన్ డీలర్లు చెబుతున్నారు.పారదర్శకంగా సరుకుల పంపిణీ చేయాలన్న మంత్రి ఉత్తమ్ఇక సామాన్య ప్రజలకు అందించే రేషన్ విషయంలో అవకత వకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. డీలర్లు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పారదర్శకంగా సరుకుల పంపిణీ చేయాలని ఆయన తెలిపారు.ఇక మరోవైపు నెలరోజుల పాటు రేషన్ దుకాణాలు తెరిచి ఉన్న నేపథ్యంలో లబ్ధిదారులు అంతా ఒకేసారి వెళ్లి ఇబ్బందులు పడరాదని పౌరసరఫరాల శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా రేషన్ ఇస్తారని అందరూ ఒకేసారి రేషన్ షాప్ ల పైన దండయాత్ర చెయ్యొద్దని ఇస్తున్నారు.

# జూన్ 10న మావోయిస్టుల భారత్ బంద్



**ఢిల్లీ:**ఆపరేషన్ కగార్, ఆపరేషన్ గ్రీన్ హంట్, ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరుతో మావోయిస్టులను తుడిచి పెట్టే పనిలో పడింది కేంద్ర ప్రభుత్వం. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదంపై పోరాటం చేసిన భారత్, ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలిజం పైన అంతర్గత పోరు చేస్తుంది. ఇందులో భాగంగా మావోయిస్టు పార్టీ కీలక నేతలను మట్టు పెడుతోంది.భారత్ బంద్ కు మావోయిస్టుల పిలుపుమావోయిస్టు పార్టీ కీలక నేత నంబాల కేశవరావుతో పాటు పలువురు అగ్రనేతలను ఇప్పటికే భద్రతా బలగాలు ఎన్కౌంటర్ చేశాయి. అయితే ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ నేతలు శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడంతో ప్రస్తుతం మావోయిస్టులపై ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ కు వ్యతిరేకంగా మావోయిస్టు పార్టీ భారత్ బంద్ కు పిలుపునిచ్చింది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కు వ్యతిరేకంగా కేశవరావుతో పాటు దళ సభ్యుల మృతికి నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్ నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. అంతేకాదు జూన్ 11వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మృతి చెందిన మావోయిస్టు అమరవీరుల స్మారక సభలను నిర్వహించనున్నట్టుగా వెల్లడించింది.ఇప్పటివరకు 540 మందిని పోగొట్టుకున్నాం2024 నుంచి ఇప్పటివరకు 540 మంది మావోయిస్టులు భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో మృతి చెందారని మావోయిస్టు పార్టీ పేర్కొంది. ఇటీవల తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మొత్తం 27 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించింది. తాము శాంతి చర్చలు జరపాలని కోరుతున్నామని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపడం లేదని మావోయిస్టు పార్టీ పేర్కొంది.

## మెసేజ్ చివరలో ఏ లెటర్ ఉన్నా.. క్లిక్ చేశారో మీ డబ్బు మాయం




**ఢిల్లీ:**రోజురోజుకీ మారుతున్న టెక్నాలజీ తో పాటు నేరాల తీరు కూడా మారుతూనే ఉంది. సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా మోసాలకు పాల్పడుతున్నారు. అధునాతన సాంకేతిక టెక్నాలజీని ఉపయోగి ంచుకు ంటూ జనాలను బురిడీ కొట్టిస్తున్నారు. కాస్త ఏమరుపాటుగా ఉన్న ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. నిత్యం దోపిడీకి పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు, ఏమాత్రం అనుమానం రాకుండా ఖాతాలలో సొమ్ము కొల్లగొ డుతున్నారు.రోజుకో సైబర్ మోసంఇక తాజాగా మరో కొత్త సైబర్ మోసం వెలుగు చూసింది. ఈ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు.మీ మొబైల్ ఫోన్ కి మెసేజ్ లు వస్తున్నాయని, వస్తున్న మెసేజ్ చివరలో గాని, గాని,గాని ఉంటే పొరపాటున కూడా ఆ లింక్స్ ను ఓపెన్ చేయకూడదని, ఒకవేళ ఓపెన్ చేస్తే మీ ఖాతాలను సొమ్ము మాయమవుతాయని చెబుతున్నారు.వారు చెప్పినట్టు ట్రాన్సాక్షన్, అంటే ప్రమోషనల్ గవర్నమెంట్ అని, ఇవి చూడడానికి నిజమైనవి గా కనిపించినప్పటికీ, వాటిని నమ్మకూడదని చెబుతున్నారు. అసలైన కంపెనీల పేరుతో కూడా వీరు ఫేక్ న్యూస్ ను క్రియేట్ చేసి సర్క్యులేట్ చేస్తూ, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. అందుకే ఏదైనా లింక్స్ ఓపెన్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఏ లింకు పడితే ఆ లింకు ఓపెన్ చేయకూడదని సూచిస్తున్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన ట్రాన్సాక్షన్స్ అని నమ్మించి, తీరా ఓపెన్ చేసిన తర్వాత ఖాతాలను ఖాళీ చేసి పరార్ అవుతున్నారు. 2022 - 2023 సంవత్సరంలో ఈ నేరాలు మరింత పెరిగాయని, రోజు రోజుకి సైబర్ నేరగాళ్లు విజృంభిస్తున్న పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. అందుకే మొబైల్ ఫోన్ ద్వారా మనీ ట్రాన్సాక్షన్ చేయాలనుకునేవారు జాగ్రత్తగా ఉండాలని, మెసేజ్ ల ద్వారా వచ్చే లింక్స్ ఓపెన్ చేయకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## వేములవాడలో ఆగని కోడెల మృత్యుఘోష..



**వేములవాడ :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వ్యవహారం తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. గడిచిన రెండు రోజులుగా అక్కడి గోశాలలో కోడెల మృత్యు ఘోష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే గత శు క్రవారం ఒక్కరోజే ఎనిమిది కోడెలు ప్రాణాలు కోల్పోగా.. ఈరోజు ఉదయం మరో ఐదు కోడెలు మృతి చెందడం సర్వత్రా కలకలం రేపుతోంది. అంతే కాకుండా మరణించిన కోడెలను గోప్యంగా మూలవాగులో ఖననం చేయడం మరో వివాదానికి దారితీస్తోంది.గోశాలలో జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించి చర్యలు సూచించినా.. వాటిని గోశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో గోశాల నిర్వాహకుల తీరుపై హిందూ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.అయితే భక్తులు దేవుడికి సమర్పించే కోడెలను గోశాలలో తగిన శ్రద్ధతో సంరక్షించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖదే. కానీ ఇప్పుడవి మరణిస్తుండటంతో వీహెచ్‌పీ స్పందించింది. కోడెల పంపిణీ ప్రక్రియను నిర్వాఘాతంగా కొనసాగించాలని, సమస్య పరిష్కారానికి వెంటనే స్థిరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రస్తుతం తిప్పాపూర్ గోశాలలో పరిమితికి మించి కోడెలు ఉండటంతో తొక్కిసలాట జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇది కోడెల మరణాలకు ప్రధాన కారణంగా ఆరోపిస్తున్నారు. భక్తులు సమర్పించే కోడెలను సంరక్షించాల్సిన బాధ్యతను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రతి రోజూ 8–10 కోడెలు చనిపోతున్నాయని సమాచారం. ప్రభుత్వం ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రాంతీయ యంత్రాంగం చేతులెత్తేస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. మృత్యువాత పడుతున్న కోడెలను ఖననం చేయడం తప్ప, అసలు సమస్యపై ఎటువంటి శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శలు గుప్పిస్తున్నారు.రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..మరోవైపు ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో అత్యాధునిక గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళిక రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే గోశాలల ఏర్పాటుకు ఉన్నతస్థాయి కమిటీను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీలు, అగ్రికల్చర్ కాలేజీలు, దేవాలయాల భూముల్లో మొదటి దశలో గోశాలలు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గోవుల సంరక్షణకు అవసరమైన బడ్జెట్ అంచనాలు, నిర్వహణ మార్గదర్శకాలు త్వరగా రూపొందించాలని తెలిపారు.


## ఏపీ ప్రభుత్వం మరో అలర్ట్ వీళ్లు ఇళ్లలో నుంచి అస్సలు రావొద్దు



**అమరావతి:**ఏపీలో కరోనా కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయని ప్రభుత్వం ఇవాళ ప్రకటించింది. రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా కేసులతో వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని, కాబట్టి తాము అంది స్తున్నట్లు సూచనల్ని పాటించాలని మంత్రి కొలుసు పార్థసారధి ప్రకటించారు. ప్రజ లంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్రజలతో పాటు వైద్యులు, ఆస్పత్రులు, వృద్ధులు, గర్భిణీలకు పాటించాల్సిన సూచనలు వెల్లడించారు.దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వృద్ధులు, గర్భవతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన వారు కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.మాస్కులు, పీపీ,ఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్థసారధి వైద్యాధికారుల్ని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్యానికి వైద్యపరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు ఆదేశించారు.

ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. కోవిడ్ ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చన్నారు.

## ఏపీలో మళ్లీ మొదలైన రేషన్ షాపులు క్యూ కట్టిన జనం



**అమరావతి:**ఏపీలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీకి దశాబ్దాల చరిత్ర ఉంది. అయితే నాలుగేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వం వీటికి చరమగీతం పాడి వాటిస్థానంలో రేషన్ వాహనాలను తీసుకొ చ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేలకు పైగా వాహనా లను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వాటి ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తామని చెప్పింది. అయితే ఇంటింటికీ రేషన్ పంపిణీ సాధ్యం కాలేదు. దీంతో రోడ్డు పక్కనే వాహనాలు ఆపి అక్కడ జనంతో క్యూలు కట్టించేవారు. ఈ వ్యవస్థకు తాజాగా కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. వీటి స్థానంలో తిరిగి రేషన్ షాపుల్ని ఇవాళ ప్రారంభించింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఇవాళ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రారంభిస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా మాత్రమే రేషన్ పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా వీటిని ఇవాళ తిరిగి ప్రారంభించారు. ఈ నిర్ణయంతో రేషన్ లబ్దిదారులకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. రేషన్ షాపుల వ్యవస్థ తిరిగి ప్రారంభం కావడంతో లబ్దిదారులకు పాత రోజులు గుర్తుకొస్తున్నాయి.నాలుగున్నరేళ్ల క్రితం 2021 జనవరి 21న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రేషన్ షాపుల స్థానంలో రేషన్ వాహనాల్ని ప్రారంభించారు.

## వైసీపీలో అంతా మంచోళ్లే.. వాడే మొండిఘటం జేసీ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి:**తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి జగన్ కు హెచ్చరికతో కూడిన సలహాలివ్వడమే కాకుండా, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ అన్నా, ఆయన పార్టీ వైసీపీ అన్నా అగ్గిమీద గుగ్గిలమయ్యే జేసీ.. ఈ సారి కాస్త వెరైటీగా మాట్లాడారు. ఏడాదిగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై స్పందించిన జేసీ జగన్ మారాలంటూ సూచించడం ఆసక్తిరేపుతోంది.మాజీ సీఎం జగన్ అంటే జేసీ కుటుంబం మండిపడుతుంది. జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డితో సత్సంబంధాలు కొనసాగించినా, జగన్ తో మాత్రం తొలి నుంచి జేసీ కుటుంబం విభేదిస్తూనే వస్తోంది. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంపై వెన్నుచూపని పోరాటం చేసిన జేసీ ఫ్యామిలీ ప్రస్తుతం అధికార పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఇటీవల వైసీపీ స్థానిక సంస్థల ప్రతినిధుల సమావేశంలో మాజీ సీఎం జగన్ కూడా పదేపదే తాడిపత్రి మున్సిపాలిటీపై వ్యాఖ్యలు చేస్తున్నారు. అప్పట్లో తాను అనుమతిస్తే జేసీ మున్సిపల్ చైర్మన్ అయ్యేవారు కాదని జగన్ చెబుతున్నారు. దీంతో తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు



జేసీ ప్రభాకర్ రెడ్డి."జగన్ మారాలి.. లేకపోతే కష్టమే" అంటూ వ్యాఖ్యానించిన జగన్.. ఇప్పటికీ బెదిరింపులు.. సాధింపులు చేస్తానంటే ప్రజలు ఒప్పుకోరంటూ తేల్చిచెప్పారు. ప్రజలు రక్షణ కోరుకుంటున్నారు. బెదిరింపు రాజకీయాలు ఎవరూ చేయలేరు. ఆ రోజులు పోయాయి. వాళ్ల నాయన (వైఎస్ రాజశేఖర్ రెడ్డి) కూడా మారాడు. అందుకే ప్రజలు యాక్సప్ట్ చేశారంటూ స్పష్టం చేశారు జేసీ ప్రభాకర్ రెడ్డి. పోలీసులు, అధికారులను బెదిరించడం వల్ల జగన్ కు ఎలాంటి ప్రయోజనం దక్కదన్నారు. ప్రస్తుతం ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని.. జగన్ ను ప్రజలు ఎందుకు పక్కన పెట్టారో ఇప్పటికీ తెలుసుకోవడం లేదని జేసీ వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా మార్పు దిశగా జగన్ అడుగులు వేయకపోతే ఆయనతోపాటు పార్టీలో ఉన్నవారు కూడా భూస్థాపితం అయిపోతారని అన్నారు. "మేమేం చేస్తాం. ప్రజలే చేస్తారు. అందురూ చూస్తున్నారు. ఏడాది అయిపోయింది. సింపతీలేదు. పైగా బెదిరింపులు. ఎవరు మాత్రం ఇష్టపడతారు." అంటూ జేసీ తెలిపారు.ప్రతిపక్ష నేతగా జగన్ ప్రజల్లోకి రావాలంటే ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. అయితే ఒక టీడీపీ నాయకుడిగా తాను జగన్ గురించి మాట్లాడటం లేదని చెప్పారు. వైఎస్ కుటుంబం, ముఖ్యంగా విజయమ్మ మొహం చూసి జగన్ కు సలహా ఇస్తున్నానని తెలిపారు. "పార్టీలో అందరూ మంచోళ్లే.. కానీ, ...డే మొండి ఘటం. ఎవరి మాట వినడు. చెబితే అర్థం చేసుకోడు. ఏం చేస్తారు పాపం." అని జేసి వ్యాఖ్యానించారు. వచ్చేఎన్నికల నాటికి కూటమి మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. పథకాలు, సంక్షేమం ఇవన్నీ కాదని.. అభివృద్ధి, ఉద్యోగాలు కోరుకుంటున్నారని అన్నారు. ఒక ఇంట్లో రూ.20 వేలు సంపాదించే ఉద్యోగి కావాలా? ఏడాదికి రూ.10 వేలు ఇచ్చే సంక్షేమం కావాలా? అని జేసీ ప్రశ్నించారు.

## మనం ఫైటర్ జెట్స్ కోల్పోయాం తొలిసారి ఓపెన్ అయిన సీడీఎస్



**ఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్ తో నెలకొన్న ఉద్రిక్తతల వేళ.. భారత్ కొన్ని ఫైటర్ జెట్ లను కోల్పోయిందన్న వాదనకు సంబంధించి కీలక అంశాన్ని వెల్లడించారు సీడీఎస్ (చీఫ్ ఆఫ్ ది డిఫెన్స్ స్టాఫ్) అనిల్ చౌహాన్. ఇప్పటివరకు పలు రాఫెల్ యుద్ధ విమానాల్ని భారత్ కోల్పోయినట్లుగా ప్రచారం జరగటం తెలిసిందే. అయితే.. దీనికి సంబంధించి ఇప్పటివరకు మోడీ సర్కారు కానీ.. డిఫెన్స్ అధికారులు కానీ క్లారిటీ ఇచ్చింది లేదు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ అంశాన్ని తరచూ ప్రస్తావిస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఈ మధ్యనే ఒక బహిరంగ సభలో మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం.. రాఫెల్ యుద్ధ విమానాల్ని కోల్పోయినట్లుగా పేర్కొన్నారు. ఓవైపు ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్ చేసిన వైమానిక దాడులతో తమ ఎయిర్ బేస్ లు నేలమట్టం అయినట్లుగా పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ధ్రువీకరించటం తెలిసిందే.భారత్ దాడుల్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేసినా నష్టాన్ని ఆపటం సాధ్యం కాలేదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వేళ పాక్ తో జరిగిన యుద్ధంలో భారత్ ఎన్ని యుద్ధ విమానాల్ని కోల్పోయిందన్న వాదన తెర మీదకు వచ్చింది. దీనికి సంబంధించి తొలిసారి కీలక వ్యాఖ్యలు చేశారు సీడీఎస్ అనిల్ చౌహాన్. సింగపూర్ లో జరుగుతున్న షాంగ్రీ లా డైలాగ్ సెక్యూరిటీ ఫోరం సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్లూమ్ బర్గ్ టీవీ, రాయిటర్స్ కు కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఇంతకూ ఆయన ఏమన్నారన్నది ఆయన మాటల్లోనే చెబితే... 'అవును.. పాక్ తో జరిగిన యుద్ధంలో భారత్ ఫైటర్ జెట్స్ ను కోల్పోయిన మాట వాస్తవమే. యుద్ధం అన్నాక కొన్ని ఇలా జరుగుతూనే ఉంటాయి. మనం ఎన్ని కోల్పోయాయం అనేది ప్రశ్న కాదు. ఎందుకు కోల్పోయాయమన్నది మాత్రమే సమీక్షించుకోవాలి. పాక్ చెప్పినట్లుగా ఆరు ఫైటర్ జెట్స్ మనం కోల్పోలేదు. అందులో వాస్తవం లేదు' అని స్పష్టం చేశారు. దీంతో.. ఇప్పటివరకు ఫైటర్ జెట్స్ ను భారత్ కోల్పోయిందన్న మాటకు అధికారికంగా ఒప్పుకున్నట్లైంది. కాకుంటే.. ఎన్ని అన్న దానిపై మాత్రం స్పష్టత రాలేదు.అంతేకాదు తప్పు ఎందుకు జరిగిందో? ఎక్కడ జరిగిందో వెంటనే గుర్తించి సరిదిద్దుకున్నామని.. ఆ తర్వాత రెండు రోజుల్లోనే అన్ని రకాల విమానాలు.. ఆయుధాలతో కచ్చితమైన దాడులు చేసి పాక్ ను దెబ్బ కొట్టామని చెప్పారు. అయితే.. రెండు దేశాల మధ్య అణుయుద్ధం జరిగేటువంటి పరిస్థితి ఏదీ తలెత్తలేదన్నారు. భారత్ – పాక్ మధ్య అణుయుద్ధం జరిగే పరిస్థితిని తాను ఆపానని.. కాల్పుల విరమణకు ఒప్పించామని చెప్పిన ట్రంప్ మాటల్ని ఆయన తోసిపుచ్చారు.

పాకిస్తాన్ లోని కీలక ఎయిర్ బేస్ లు.. సైనిక స్థావరాల వద్ద గగనతల రక్షణ వ్యవస్థలు ఉన్నా.. వాటిని తప్పుదారి పట్టించి మరీ భారత్ దాడులు చేసినట్లుగా చౌహాన్ చెప్పారు. పాకిస్థాన్ భూభాగంలో 300 కిలోమీటర్ల లోపలి వరకు కేవలం ఒక్క మీటరు తేడాతో కూడిన కచ్చితత్వంతో లక్ష్యాల్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. పాక్ కు చైనా అందించిన గగనతల రక్షణ వ్యవస్థలు పని చేయలేదన్నారు.

## 'మిస్ వరల్డ్'.. ఎలా మొదలైంది ఎందుకంత క్రేజ్

**హైదరాబాద్ :**మిస్ వరల్డ్.. ప్రపంచ సుందరి పోటీలు ముగిశాయి. తొలిసారి తెలంగాణ రాజధాని భాగ్యనగరం ఈ వేడుకలకు ఆతిథ్యమిచ్చింది. మొత్తంగా 108 దేశాలకు చెందిన 40 మంది సుందరీమణులు ఈ పోటీల్లో ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారు. అనేక పర్యాటక ప్రాంతాలను, సుందరమైన ప్రదేశాలను కూడా కలియ దిరిగారు. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా అనేక టెస్టులను కూడా ఎదుర్కొ న్నారు. మొత్తంగా నెల రోజులపాటు అత్యంత వైభవంగా.. అందంగా.. ఆడంబరంగా జరిగిన ఈ పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి కిరీటం దక్కించుకుంది. అయితే.. అసలు ఈ పోటీలు ఎలా మొదలయ్యాయి? ఎప్పుడు మొదలయ్యాయి? అనేది ఆసక్తికరం. అది 1951, బ్రిటన్ రాజధాని లండన్. ఓ రోజు "ఫెస్టివల్ ఆఫ్ బ్రిటన్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. యువతులకు స్విమ్ సూట్ పోటీ నిర్వహించారు. దీనిలో ఒకరు విజేత అయ్యారు. ఆమె తర్వాత.. కాలంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇలా.. మొదలైన ఈ పోటీ.. అనతి కాలంలోనే వివిధ దేశాలకు చెందిన సుందరీ మణులు పోటీ చేయడం ప్రారంభించారు. తొలి నాళ్లలో ఈ పోటీలను బ్రిటన్‌లోనే నిర్వహించేవారు. అయితే.. ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన ఆదరణతో.. దీనికి ఒక పేరు ఉండాలని భావించిన నిర్వాహకులు..మిస్ వరల్డ్ అని నిర్ణయించారు.ఇక, అప్పటి నుంచి ఈ పోటీలను వివిధ దేశాల్లో నిర్వహిస్తున్నారు. అయితే.. ఇప్పటికీ ఎక్కువ సార్లు నిర్వహించిన దేశంగా బ్రిటన్ పేరు చిరస్థాయిగా నిలిచింది. వాస్తవానికి ఈ పోటీని మొదట ఒకే ఒక ఈవెంట్ అనుకున్నప్పటికీ, ఎక్కువ మంది పాల్గొనడం, భారీగా



స్పందన రావడంతో ఏటా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇక, 1951లో జరిగిన మొదటి పోటీలో మిస్ స్వీడన్ కికి హాకాన్సన్ మిస్ వరల్డ్(అప్పటికి ఈ టైటిల్ లేదు) గెలిచింది.వయసు నుంచి వన్నె వరకు..మిస్ వరల్డ్ పోటీల్లో కిరీటం దక్కించుకునే వారిని పక్కన పెడితే.. అసలు ఈ పోటీలకు ప్రారంభ ఘట్టం నుంచే అనేక పరీక్షలు ఎదురవుతాయి. ప్రతి దేశం నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసే ఈ పోటీలో .. ముందుగా ఆయా దేశాల్లోనే అంతర్గతంగా పోటీలు పెడతారు. వేలాది మంది వీటికి పోటీ పడతారు. వారి నుంచి ఆయా దేశాలు ఒక్కరిని ఎంపిక చేయడం ఎంత కష్టమో ఆలోచించుకోవచ్చు. ఉదాహరణకు భారత్ నుంచి ఈ దఫా నందినీ గుప్తా.. మిస్ వరల్డ్‌లో పాల్గొన్నారు. కానీ, ఆమె ఒక్కరే కాదు.. వందల మందిని ముందుగానే భారత్‌లో పరీక్షించి.. చివరకు నందినీ గుప్తాను ఎంపిక చేశారు. ఇలానే.. ఆయా దేశాల్లో చేస్తారు. వయసు 27 సంవత్సరాలకు ఒక్క సెకను కాలం కూడా మించకూడదు.భౌతిక అందంతోపాటు.. మానసిక అందాన్ని ప్రధానంగా చూస్తారు. అంతేకాదు.. ఎత్తు 5.2 అడుగులకు వెంట్రుక వాసి కూడా తగ్గకూడదు. అంతేకాదు.. ఆమె గతంలో ప్రేమలోనూ పడకూడదని ఒక నిబంధన ఉంది. వర్జిన్ అయి ఉండాలి(టెస్టు చేస్తారు). అంతేకాదు.. ఒంటిపై ఎక్కడా మచ్చలు మరకలు ఉండడానికి వీల్లేదు. నాజూగ్గా ఉండడమేకాదు.. ప్రపంచ జ్ఞానం కూడా ఉండాలి. ఇలా.. అనేక కోణాల్లో ముందుగానే మిస్ వరల్డ్‌ను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత.. అసలు పోటీకి ఆయా దేశాలు పంపిస్తాయి. ఇక, ఇక్కడ చివరి దశ వరకు సుమారు 12కు పైగా పోటీలు జరుగుతాయి. ఒక్కొక్క అంచె దాటుకుని వస్తే.. చివరికి మిస్ వరల్డ్ కీర్తి దక్కుతుంది.కిరీటానికీ ఓ అర్థం-పరమార్థం..మిస్ వరల్డ్‌కు ఎంపికైన వారికి అలంకరించే కిరీటానికి కూడా అర్థం పరమార్థం ఉంది. ఇదేమీ తేలిగ్గా అందించేది కాదు. ఊరికేనే పెట్టేది కూడా కాదు. అంతేకాదు.. ప్రతి సంవత్సరం ఈ కిరీటాన్ని ఒకే బరువు, ఒకే రకమైన వజ్రాలు, ఒకే సంఖ్యలో వజ్రాలను పొదిగి తయారు చేస్తారు. మొత్తం 175.49 క్యారెట్ల బరువున్న కిరీటంలో 1,770 మిరుమిట్లు గొలిపే వజ్రాలను పేరుస్తారు. ఈ కిరీటం అద్భుతమైన నీలి నీలమణితో మిరుమిట్లు గొలుపుతుంది. ఇది శాంతి, అవగాహన, సద్భావన, విధేయతకు నిదర్శనంగా నిలుస్తుంది.ఎందుకింత క్రేజ్?మిస్ వరల్డ్‌గా ఎం పికైన వారికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంటుంది. ఏడాది పా టు సిటిజన్ షిప్ దక్కుతుంది. ఎక్కడికి వెళ్లినా రెడ్ కార్పెట్ స్వా గతాలు, అద్భుతమైన అతిథి మర్యాదలు. ఇక, డబ్బుకు డబ్బు సొంతం. సమాజంలోనే కాదు.. ఇంత క్రేజ్.

## ఈ బెదిరింపులు వైసీపీకి ప్లస్సా మైనస్సా

**అమరావతి:**మేము అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేలుస్తామని వైసీపీ గత కొంతకాలంగా అంటోంది. సప్త సముద్రాల అవతల ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుని వచ్చి మరీ శిక్షిస్తాం, పదవీ విరమణ చేసిన అధికారులు అయినా వారు విదేశాలకు వెళ్ళినా వెనక్కి తెస్తామని కూడా చెబుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది మాత్రమే అవుతోంది.ఇంకా నాలుగేళ్ల పాలన నిండుగా ఉంది. ఇంతలోనే వైసీపీ అంతలేసి శపథాలు చేస్తూ బెదిరిస్తూ ఉంటే అది ఆ పార్టీకి రాజకీయంగా మేలు చేస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. వైసీపీ నేతలను వరసబెట్టి జైళ్లలో పెడుతున్నారు అన్న బాధతో వైసీపీ ఇలా రియాక్ట్ కావచ్చు. లేదా క్యాడర్ లో లీడర్ లో ఆత్మ విశ్వాసం పెంచడానికి కూడా చెబుతూ ఉండవచ్చు. అంతే కాదు పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుంది అన్న భరోసా ఇవ్వడానికి అయినా ఇలాంటి స్టేట్మెంట్స్ ఇవ్వవచ్చు.


కానీ వాటి ఫలితాలూ పర్యవసానాలు గురించి ఆలోచిస్తున్నారా అన్నదే చర్చగా ఉంది. వైసీపీలో



చూసుకుంటే జైలుకు వెళ్ళి వచ్చే నాయకులు అంతా తిరిగి ఇంతటి పట్టుదలతో ఉండాలని అనుకుంటారా అన్న చర్చ వస్తోంది. చాలా మంది అయితే మానసికంగా అలసిపోతున్నారు అని అంటున్నారు ఒకనాటి రాజకీయం ఇది కాదు అని అనుకుంటున్నారు.పైగా వైసీపీ అధికారంలోకి వస్తే అలా చేస్తామని అంటోంది. ఇపుడే అధికారంలో ఉన్న టీడీపీ అసలు ఆ చాన్స్ ఇస్తుందా అన్నది కూడా ఆలోచించాలి కదా అంటున్నారు. ఇంకో వైపు చూస్తే టీడీపీ వారికి కూడా ఇది అలెర్ట్ గా ఉండేదిగా చూస్తున్నారు. వైసీపీ మళ్ళీ వస్తే ఇంతకు ఇంత అని అంటున్నారు అంటే అసలు వారిని అధికారంలోకి రానీయకుండా ఇప్పటి నుంచే చేయడానికి పార్టీ మొత్తం సంఘటితంగా ఉంటూ చేయాల్సినది అంతా చేస్తుంది.ఇక పోలీసు అధికారుల మీద ప్రత్యేకించి వైసీపీ హెచ్చరికలు చేస్తోంది. మరి వారు సైతం ఊరుకుంటారా ఇప్పటిదాకా వారిలో టీడీపీ పట్ల ఏ రకమైన భావన ఉందో తెలియదు కానీ టార్గెట్ అయిన వారు తప్పకుండా వైసీపీని మళ్ళీ అధికారంలోకి తీసుకుని రాకూడదనే పనిచేస్తారు కదా అంటున్నారు.ఇవే కాదు తటస్థంగా ఉండేవారు, ఓటేసే ప్రజలు ఇదేమి రాజకీయం అనుకుంటారు కదా. పైగా టీడీపీని దించి వైసీపీని తెస్తే మళ్ళీ ఈ తరహా పాజిటివిటీని పెంచుతుంది .

## పంకజ శ్రీతో 'గన్నవరం ఫంకా' తిరిగేనా

**అమరావతి:**మార్పు మంచిదే. రాజకీయాల్లోనూ ఇది వర్తిస్తుంది. అయితే.. ఈ మార్పు ప్రజలు ఆశిస్తే.. ఒకరకంగా ఉంటుంది. పార్టీలు ఆశిస్తే.. మరో విధంగా ఉంటుంది. 2024 ఎన్నికలనే తీసుకుంటే.. మార్పు కోరుకున్న ప్రజలు నాయకులు ఎవరన్నది కూడా చూడకుం డా కూటమి పార్టీలకు ఓట్లు గుద్దేశారన్న చర్చ ఉంది. అయితే.. ఇదేసమయంలో మార్పు కోరుకుంటూ.. వైసీపీ అనేక ప్రయత్నా లు చేసినా ఏ ఒక్కటీ ఫలించలేదు. ఫలితంగా మార్పు అనేది ప్రజలు కోరుకుంటే తప్ప.. రాదని స్పష్టమైంది. ఇక, ఇప్పుడు కీలకమైన గన్నవరం నియోజకవర్గంలోనూ ఇదే చర్చ జరుగుతోంది.టీడీపీ జెండాపై పలుమార్లు విజయం దక్కించుకున్న వల్లభనేని వంశీ.. 2019 తర్వాత.. తనపై కేసులు పెట్టడం ఖాయమని తెలిసి.. ఆయన పార్టీ మారారు. ఈ క్రమంలోనే వైసీపీ తరఫున ఆయన పనిచేశారు. అయితే.. ఈ మార్పును ప్రజలు హర్షించలేదు. అందుకేవ్యవస్థాగత ఓటు బ్యాంకు కూడా వంశీకి దూరమైంది. అప్పటి వరకు ఆయన వెంటే ఉ న్నారని భావించిన వారు కూడా ప్రజల నాడి తెలుసుకుని ఆయనను వదిలేశారు. దీంతో గత ఎన్నికల్లో యార్లగడ్డ వెంకట్రావు విజయం దక్కించుకున్నా రు.సరే.. ఇప్పుడు గతంలో చేసిన పాపాలు వంశీని వెంటాడు తున్నాయన్న చర్చ కూడా ఉంది.



దీంతో ఆయన బెయిల్‌పై బయటకు రాలేకపోతున్నారు. కేసులపై కేసులు నమోద వుతూనే ఉన్నాయి. ఒక దానిలో బెయిల్ వస్తే.. మరో కేసులో ఆయన జైలుకు వెళు తున్నారు. ఫలితంగా నాలుగు మాసాల నుంచి కూడా వంశీ జైల్లోనే ఉంటున్నారు. ఈ పరిణామంతో వైసీపీ వ్యూహాత్మక ఎత్తుగడ కింద.. ఇప్పుడు ఆయన సతీమణి పంకజ శ్రీని రాజకీయాల్లోకి తీసుకువస్తున్న వార్తలు వస్తున్నాయి. అయితే.. ఆమెను ప్రజలు కోరుకుంటున్నారా? అంటే.. లేదు. ఇది కేవలం పార్టీ మార్పు మాత్రమే. అంటే..ఒక ప్రయోగం. పైగా.. ఎన్నికలకు నాలుగు సంవత్సరాల ముందు.. జరుగుతున్న ప్రయోగం. దీనిపైనే ఇప్పుడు చర్చసాగుతోంది.ఒక వ్యక్తి కారణంగా మరో వ్యక్తికి సింపతీ రావాలన్నా.. కుటుంబానికి సింపతీ పెరగాలన్నా.. ఎన్నికలకు నాలుగు సంవత్సరాల ముందు సాధ్యం కాదన్నది మేధావులు చెబుతున్న మాట. ఇది గతంలోనూ రుజువైంది. వైఎస్ 2009లో చనిపోతే.. ఆ సెంటిమెంటు తనకు వస్తుందని జగన్ అనుకున్నారు. కానీ, అది 2014 వరకు నిలవలేదు.

# అనంత సాగర్ గ్రామంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా







- ఇందిరమ్మ ఇళ్ల అనుమతుల పేరిట అక్రమ ఇసుక రవాణా
- రాత్రింబవళ్లు ఇసుక తరలిసూ పొలాల దగ్గర డంపు చేస్తున్న వైనం
- ప్రజా ప్రతినిధుల కనుసైగలోనే అక్రమ ఇసుక దందా కొనసాగుతుందా
- అధికారులు స్పందించి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలి

**వికారాబాద్ జిల్లా జూన్ 2 పరిగి :** అనుమతుల పేరుతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరిట అనుమతులు పొంది చెరువు,వాగులో నుంచి పగలు రాత్రి తేడా లేకుండా నిత్యం ట్రాక్టర్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. అనుమతులు ఓచోట తీసుకొని మరోచోట ఇసుక తొవ్వి అక్రమంగా ఇతర గ్రామాలకు ఇసుక సరఫరా చేస్తున్నారు.అంతటితో ఆగకుండా పొలాల దగ్గర భారీ ఎత్తున నిలువ చేసుకుంటున్నారు.దీంతో పాటు రాత్రి సమయంలో మైనార్ పిల్లలతో ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ ఇసుక లోడుతో ట్రాక్టర్ల ను అతివేగంగా తోలడంతో గ్రామస్తులు వాహనా దారులు బెంబేలెత్తుతున్నారు.

**- అనుమతులు గోరంత తవ్వేది కొండంత**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకై అధికారుల దగ్గర అనుమతులు పొంది.అనుమతుల ప్రకారం సరిపడా ఇసుక వేయడమే కాకుండా అవే అనుమతులను అదునుగా చేసుకొని గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఇసుక తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. అంతటితో ఆగకుండా ట్రాక్టర్ యజమాన్యులు వారి పొలాల దగ్గర భారీగా ఇసుక డ్రంపు చేసి ఉంచారు.అనుమతుల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లకు సరిపడ ఇసుక తరలించుకోని ఇతర గ్రామాలకు ఎందుకు తరలిస్తున్నారని పలువురు గ్రామస్తులు వారిని అడిగితే మాకు రెవిన్యూ అధికారులు ఇచ్చిన అనుమతులు ఉన్నాయి అందుకే మేము ఇసుక తరలిస్తున్నామంటూ వారికి మొండిగా సమాధానం చెపుతున్నట్టు సమాచారం పలువురు ప్రజాప్రతినిధులతో చేతులు కలిపి అనుమతులు కొన్ని ట్రిప్పులకు తీసుకున్నా అనాధికారికంగా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారు.ఒక్క ట్రాక్టర్ ఇసుకను 4 వేల నుంచి 5 వేలకు విక్రయిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారు.

**- వ్యవసాయ భూములు ఆగమవుతున్నాయంటున్న - రైతులు** ఇసుక మాఫియా రాత్రిపగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని, భూగర్భ జలాలు ఎండిపోయి నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి అక్రమ రవాణా పై నిఘా పెట్టి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**- అధికార పార్టీ నాయకుల అండతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

కుల్కచర్ల మండల స్థాయి గ్రామస్థాయి అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇష్టాను సారంగా అనంతసాగర్ చెరువులో దుబ్బ తోవ్వి ఆ చెరువులో మోటర్లు వేసి చెరువు నీటితోనే దుబ్బను ఫిల్టర్ చేసి ఇసుకగా మలచి గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు చుట్టుపక్కల తండాలకు ఇసుక తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు.ఇట్టి అక్రమ ఇసుక రవాణా పై ఎవరైనా రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే అధికారులు ఘటన స్థలానికి చేరుకునే లోపు అధికార పార్టీ నాయకులతో ఫోన్ చేయించి ఎంతో కొంత ముడుపులు అప్పజెప్పి అధికారులను అక్కడి నుండి అక్కడే పంపించేస్తూ..అక్రమ ఇసుక వ్యాపారులు తప్పించుకుంటున్నారు.దీంతో సంబంధిత అధికారులు సైతం నాయకుల మాటలు వింటూ వారు ఇచ్చిన ముడుపులు తీసుకుంటూ అక్రమ వ్యాపారులను ప్రోత్సహిస్తూ..అట్టి అక్రమ ఇసుక రవాణా పై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతున్నారంటూ గ్రామస్తులు వాపోతున్నారు.

**-మైనర్ పిల్లలతో డ్రైవింగ్ చేస్తూ ఇసుక తరలింపు**

రాత్రి సమయాల్లో మైనర్ పిల్లలతో ట్రాక్టర్ డ్రైవింగ్ చేయిస్తూ అక్రమ ఇసుక రవాణా కు పాల్పడుతున్నారు. అర్ధరాత్రి ఇసుకలోడుతో అతివేగంగా ట్రాక్టర్ తోలడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.రాత్రి మొత్తం నిద్ర లేకుండా మైనార్ పిల్లలతో ఇసుక తరలిస్తుండడంతో తెలిసి తెలియని డ్రైవింగ్ తో అతివేగంగా ట్రాక్టర్ నడుపుతే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు,అసలే గ్రామంలో ఇరుకైన రోడ్లు ఉన్నాయి అంటూ గ్రామస్తులు వాపోతున్నారు.- అధికారులు అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట వేయాలి గ్రామస్తులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనంతసాగర్ గ్రామంలో కొనసాగుతున్న అక్రమ క రావాణాకు అడ్డుకట్ట వేయాలి.అలాగే పొలాల దగ్గర ఏర్పాటు చేసుకున్న ఫిల్టర్ ఇసుక స్థావరాలపై దాడులు నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫిల్టర్స్ గా తయారిని పూర్తిగా నిషేధించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## రేపటి నుంచి (జూన్ 2) అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్



**నిజామాబాద్** పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార ప్రసార శాఖ మంత్రిరిజిస్ట్రేషన్ సేవల్లో 82476 23578 వాట్సాప్ నెంబర్ తో వాట్సప్ చాట్‌బాట్ మేధా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడుతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయడానికి అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేయడం జరిగింది. రేపటి నుండి అమలు చేయనున్న ఆదివారం నాడు స్టాంప్స్ %G% రిజిస్ట్రేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది.ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయి. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు, మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయి. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయి. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ - మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయి. అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుంది. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చు.అక్రమాలకు చెక్ పెట్టేలా లేఅవుట్‌లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డెవలపర్ దగ్గర వివరాలు ఉండేలా త్వరలో డెవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను తీసుకువస్తాం. ఈ మాడ్యూల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని కూడా నియమించడం జరిగింది.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయి. స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నాం, ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలుచేస్తున్నాం. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం.ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తుంది.

# శ్రీ తులసి హాస్పిటల్ ప్రారంభం

## తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**నమస్తే నల్లగొండ** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆదివారం డీవీకే రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రమాదం జరిగినప్పుడు ఎక్కడో హైదరాబాదుకు రాకుండా నల్గొండ పట్టణంలోనే మల్టీపర్పస్ హాస్పిటల్ గా వైద్య సేవలు అందించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు జానారెడ్డి మాట్లాడుతూ తులసి హాస్పటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, తులసి హాస్పిటల్ వైద్యులు సంతోష్, రెడ్డి, హాస్పటల్ సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 2 తేదీ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో జరగనున్న తెలంగాణ



**ములుగు** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఉదయం 8:30 గంటలకు ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించ నున్న మంత్రి వర్యులు సీతక్క ఉదయం 08.55 గంటలకు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం కు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం9.00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు.ఉదయం 9:05 నిమిషాలకు మంత్రి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు.ఉదయం 9.10 నిమిషాలకు జిల్లా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి ప్రసంగిస్తారు.ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుంది.అనంతరం ములుగు క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క గారు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండనున్నారు

# దేశినేని హనుమంతరావు గారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు.





**హన్మకొండ జిల్లా....** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన దేశినేని అచ్యుత్ తండ్రి గారైన దేశినేని హనుమంతరావు గారు నిన్న మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## యువకునితో మహిళ వివాహేతర సంబంధం.. కట్టేసి దేహ శుద్ధి చేసిన స్థానికులు

**పెద్దపల్లి జిల్లా** సుల్తానాబాద్‌లో యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ మహిళను, యువకుడిని తాడుతో కట్టేసి యువకునికి దేహ శుద్ధి చేసిన స్థానికులు సుల్తానాబాద్ అశోక్ నగర్లో నివాసముండే మౌనిక కు ఫేస్ బుక్ ద్వారా భూపాలపల్లికి చెందిన స్వామితో పరిచయం ఏర్పడింది అది వివాహేతర సంబంధంగా మారింది మౌనిక ఇంట్లో మూడు రోజులుగా స్వామి వుండడంతో స్థానికులు వివాహేతర సంబంధం పెట్టుకున్నఇద్దరిని తాడుతో కట్టేసి బుద్ధి చెప్పారుఇద్దరిని పోలీసులకు అప్పగించిన స్థానికులు

## కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మల్లు రవి



**తెలంగాణ** కాంగ్రెస్ కమిటీలకు ఏఐసీసీ ఆమోదం పొలిటికల్ ఎఫైర్స్, అడ్వైజరీ కమిటీల ఏర్పాటు డీలిమిటేషన్, రాజ్యాంగ పరిరక్షణ, క్రమశిక్షణ కమిటీలు 22 మందితో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ ఏర్పాటు పీఏసీలో రేవంత్, భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు 15 మందితో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు కమిటీలో రేవంత్, మధుయాష్కీ, గీతారెడ్డి, జానారెడ్డి ఏడుగురు సభ్యులతో డీలిమిటేషన్ కమిటీ ఏర్పాటు డీలిమిటేషన్ కమిటీ చైర్మన్‌గా వంశీచంద్‌రెడ్డి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మల్లు రవి 16 మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్‌గా పి.వినయ్‌కుమార్ సభ్యులుగా అద్దంకి దయాకర్, బాలూనాయక్, నర్సారెడ్డి

### రేపు అనగా 02-06-2025 సోమవారం రోజున గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారి పర్యటన వివరాలు

**వర్ధన్నపేట** ఉదయం 08:00 గం.లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట టౌన్ లోని క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొంటారు...ఉదయం 09:30 గం.లకు కిలా వరంగల్ కోట కుష్మాల్ నందు ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొంటారు ...మధ్యాహ్నం 02:00 గం.లకు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు..కావున పై కార్యక్రమాలలో ఆయా మండల, డివిజన్ల, గ్రామాల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కాగలరు...వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి క్యాంప్ కార్యాలయం...

## శ్రీ రాఘవేందర్ నగర్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత విస్తృత పర్యటన

**వర్షాకాలంలో ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు**



**ఉప్పల్, జూన్ 1** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం శ్రీ రాఘవేందర్ నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు ఆమె వివిధ శాఖల అధికారు లతో కలిసి కాలనీలోని సమస్యలను పరిశీలిం చారు. ఈ పర్యటనలో భాగంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ, కాలనీలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని, అలాగే సీసీ రోడ్లు కూడా బాగా దెబ్బతిన్నాయని గుర్తించారు. కొత్త స్టార్మ్ వాటర్ డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు, మూడు నెలల్లో కాలనీలోని అన్ని పనులను పూర్తి చేస్తానని, వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపడతానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ వినీల్ గౌడ్, ఏఈ రాధిక, వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయణ, సిబ్బంది ఉపేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్.

# రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మంత్రి టీజీ భరత్



**కర్నూలు జిల్లా :** రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పునః ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గారు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య ఎన్.ఆర్ పేట లోని రోడ్ నెంబర్ 6 లో ఉన్న రేషన్ దుకాణాన్ని ప్రారంభించి నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన మంత్రి, కలెక్టర్

# తిమ్మనచెరువులో బరితెగించిన వైసీపీ కార్యకర్తలు కట్టుబడి మనోజ్ పై కత్తుల తో దాడి





**తాడిపత్రి ప్రతినిధి:01:** పెద్ద పప్పూరు మండలం తిమ్మనచెరువు గ్రామం యందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి కార్యక్రమం జరుగుతుండగానే కట్టుబడి మనోజ్ అనే టీడీపీ పార్టీ కార్యకర్త పైన తిమ్మనచెరువు గ్రామానికి వేమనాథ్ రెడ్డి అనే వైసీపీ నాయకుడి ప్రొద్బలంతో తిమ్మన చెరువు గ్రామ వైసీపీ కార్యకర్తలు కాపు కాసి కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు గాయపడిన మనోజ్ ని కుటుంబ సభ్యులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మనోజ్ ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమంగా ఉండడంతో అక్కడి వైద్యులు సూచన మేరకు మనోజ్ కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం అనంతపురము కు తరలించారు పట్టపగలే జన ప్రజల సమక్షంలోనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు దాడులు చేస్తున్నారు అయినా పోలీసులు ఉదాసీనంగా వివరిస్తున్నారు మరియు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మరియు మునిసిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి వారి భద్రత పైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పోలీస్ ఉన్నతాధికారులు ఇప్పటికే పట్టించుకోవడం లేదు జేసీ అస్మిత్ రెడ్డి కి జేసీ ప్రభాకర్ రెడ్డి కి ఏమైనా జరుగుతే పోలీసు ఉన్నతాధికారులదే బాధ్యత అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ఈ నెల 14న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ పిలుపు



**ఆంధ్రప్రదేశ్ :** వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా సమితి సమావేశం నంద్యాల పట్టణం లోని స్వామి రెడ్డి భవనములో ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావుగారు ఆవుల శేఖర్ గారు హాజరవుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు,పేదల హక్కులను కాలరాస్తున్నాయని, ఇప్పటికీ పేదవారికి ఇంటి స్థలాలులేక సొంత ఇల్లు కలగానే మిగిలిపోతున్నాయని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదవారికి శుష్క వాగ్దానాలు చేయడం, వాటిని అమలు చేయకుండా కల్లిబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినప్పటికీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో కొంగ జపం చేస్తున్నదని అన్నారు . ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజ్ కార్యదర్శి నారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవులు మండల అధ్యక్షులు విజయుడు పాల్గొన్నారు

# భవన నిర్మాణ సంఘం ఐదవ మహాసభలు జయప్రదం చేయండి సిపిఐ రంగయ్య పిలుపు



**తాడపత్రి : 01:** తాడిపత్రి నియోజకవర్గం చింతల వెంకటరమణ గుడి నందు ఏఐటీయూసీ మహాసభకర పత్రాలను విడుదల చేయడం జరిగిన ది అనంతపురంలో జూన్ 8వ తేది జిల్లాలో జరిగే జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఐదోవ మహా సభను జయప్రదం చేయండి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునవృద్ధించి పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి రామకృష్ణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీరం చేసిందన్నారు రూ 42 93 కోట్లు రూపాయలు ప్రభుత్వం పథకాలను మళ్ళించారన్నారు కార్మికులకు రావాల్సిన 56 వేల క్లైమూల బకాయి ఉన్నాయన్నారు చెంచుల రూపంలో వసూలు చేసి కార్మికుల సంక్షేమ నిధిగా దాచిన సొమ్మును ప్రభుత్వం ఇలా వాడుకోవడం సరైనది కాదన్నారు కార్మికుల శ్రేయస్సును పూర్తిగా ప్రభుత్వాలు విమర్శిస్తున్నాయన్నారు 50 సంవత్సరాలు పూర్తయిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని సంక్షేమ బోర్డును పూర్తి స్థాయిలో పునరుద్ధించాలన్నారు భవన నిర్మాణ కార్మిక సమస్యలపై జూన్ 8న జరుగు జిల్లా 5వ మహాసభ చర్చిస్తామని ఆ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య పి నాగ సుబ్బరాయుడు జి రామాంజనేయులు పి నాగ రంగయ్య రమణ ఆర్ మద్దిలేటి నాయుడు ఎం రంగన్న ఎం ధనంజయ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నా తెలంగాణ - కోటి రతనాల వీణ

### (02 జూన్ "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం" సందర్భంగా)

దక్షిణం భారతంలో మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దులుగా 1,12,077 చ కి మీ విస్తీర్ణంతో దాదాపు 3.5 కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రం దశ్బాల పోరాట ఫలితంగా 02 జూన్ 2014న నాటి ఆంధ్ర ప్రదేశ్ విభజన ఫలితంగా ఏర్పడింది. హైదరాబాదు రాజధానిగా పలు 33 జిల్లాలతో 66.54 శాతం అక్షరాస్యతతో తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వం, చేనేత పరిశ్రమ, వ్యావసాయ ఆధారిత ఆర్థిక గమనం,ఆకర్షణీయ చారిత్రక కట్టడాలు, విలక్షణ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా హైదరాబాదు నగరంతో విరాజిల్లుతున్నది. అనేక ప్రత్యేకతలతో విలక్షణ రీతిలో అభివృద్ధి పథంలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తున్నది.

**29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం:**

స్వాతంత్ర్యానికి ముందు నిజామ్ పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రం, 1948లో పోలీస్ ఆక్షన్ చొరవతో భారతదేశంలో విలీనం కావడం, 01 నవంబర్ 1956న భాష ప్రాతిపదికన ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణను కలపడంతో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ఆంధ్ర ప్రాంత ముఖ్యమంత్రులు/మంత్రులు పెద్దమనుషుల ఒప్పందాన్ని గాలికి వదిలేసి, తీవ్ర వివక్ష చూపుతూ తెలంగాణకు నీళ్లు, నిధులు, నియామకాల్లో అన్యాయం జరుగుతున్నదని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు 1969లో తెలంగాణ పరిరక్షణ సమితి పేరుతో చెన్నారెడ్డి,కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహానుభావుల నేతృత్వం లో ప్రజా ఉద్యానాలు ప్రారంభం అయ్యాయి. 2021లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా 17 మే 2001న కరీంనగర్‌లో సింహగర్జనతో మొదలైన ఉద్యమం ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో జాయింట్ ఆక్షన్ కమిటీ (జెఏసి), కెసిఆర్ నాయకత్వాన తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్‌ఎస్)లు ఏర్పడడంతో శాంతియుత పోరాటాలు ఊపందుకోవడంతో విభజన వాదన మంటలు ఎగిసి పడ్డాయి. సుదీర్ఘ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కెసిఆర్ దీక్ష, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె లాంటి ఉద్యమాలతో తెలంగాణ అట్టుడికి పోయింది. 1969 నుండి 2014 వరకు దశాబ్దాలుగా వివిధ దశల్లో కొనసాగిన తెలంగాణ ఉద్యమం దాదాపు 1500లకు పైగా ప్రాణాలను బలిగొంది. ప్రత్యేక తెలంగాణ కోసం 2010లో శ్రీ కృష్ణ కమిటీ ఏర్పడడం. 30 జూలై 2013న ప్రత్యేక తెలంగాణ కోరకు కాంగ్రేస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయడం, 03 అక్టోబర్ 2013న కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలుపడం, 18 ఫిబ్రవరి 2014న లోకసభలో బిల్లు ఆమోదం పొందడం, 20 ఫిబ్రవరి 2014లో రాజ్యసభ ఆమోదం పొందడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ విభజన బిల్లు లేదా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014ను 01 మార్చి 2014న రాష్ట్రపతి ఆమోదం లభించడం, 02 జూన్ 2014న 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించడం జరిగిపోయింది. అదే సమయంలో ఆంధ్ర ప్రదేశ్ విభజనకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలు/పాలకులు పోరాటాలు జరగడంతో చివరకు కాంగ్రేస్, భాజపాలు అంగీకరించడంతో 02 జూన్ 2014న భారత దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది.

**తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతలు:**

భారత రాష్ట్రాల్లో 8వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, తలసరి వార్షిక ఆదాయం 3.08 లక్షలు, 12.8 శాతం సగటు వార్షిక ఆభివృద్ధి రేటు, ఐటీ పరిశ్రమ ఊపు, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయం/పండ్ల ఉత్పత్తుల్లో ముందంజ, అపారమైన ఖనిజ సంపద, ప్రత్యేక సాంస్కృతిక (పేరిణ, కూచిపూడి, లంబాడీ, గుస్సాడీ నాట్యాలు) వారసత్వం, హస్తకళల కేంద్రం, వైవిధ్యభరిత పండుగలు (బతుకమ్మ, దసరా, సంక్రాంతి, బోనాలు, ఉగాది లాంటివి), పలురకాల రుచికరమైన. ఆహార పదార్థాలు (హైదరాబాదు బిర్యాని, గ్రామీణ వంటలు) లాంటి పలు ప్రత్యేకతలు తెలంగాణ సొంతం. తెలంగాణ రాష్ట్ర జంతువుగా జింక, రాష్ట్ర పక్షిగా పాలపిట్ట, రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టు, రాష్ట్ర పువ్వుగా తంగేడు పువ్వును నిర్ణయించింది తొలి నూతన ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్ షాహి టోంబ్స్, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, మక్కా మసీదు, పైఘా టోంబ్స్, చౌమల్లా ప్యాలేస్, పురానా హవేలి, బాసర సరస్వతి దేవాలయం లాంటి ప్రఖ్యాత చారిత్రాత్మక కట్టడాలు లేదా దర్శనీయ స్థలాలు ఉన్నాయి. తెలంగాణలో కన్వా, ఏటూర్నాగారం, పోచారం, ప్రాణహిత, కిన్నెరసాని, శివరాం, మంజీర వన్యప్రాణి అభయారణ్యాలు ఉన్నాయి. కసుగీయ్, మృగవాణి, మహావీర హరిణ వనస్తలి, కాసుబ్రాహ్మానందా రెడ్డి జాతీయ పార్కులకు తెలంగాణ నెలవుగా నిలుస్తున్నది.02 జూన్ 2025న తెలంగాణ రాష్ట్రం 11వ అవతరణ వేడుకలను భవ్యంగా నిర్లహించు కుంటున్న వేళ రాష్ట్ర రాజధాని నుంచి గ్రామీణ పాఠశాల వరకు అన్ని ప్రదేశాలు/కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పౌర సమాజ ఉత్సవాలు, విద్యాలయాల్లో చర్చలు/సదస్సులు, బాణాసంచా వెలుగులు, అమరవీరులకు నివాళులు లాంటి ఉత్సవాలు నిర్వహిస్తారు. 02 జూన్ వేదికగా తెలంగాణ రాష్ట్ర సమగ్ర సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడానికి ప్రణాళికలు చేయడం, అమలుకు పూనుకోవడం జరుగుతోంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సెక్స్ వర్కర్స్ హక్కుల తొలి పోరాటానికి 50 ఏండ్లు !

### (02 జూన్ "అంతర్జాత సెక్స్ వర్కర్స్ దినం" సందర్భంగా)

సక్స్ వర్కర్స్ లేదా వ్యభిచార వృత్తి చేసే అభాగ్య మహిళలను నీచంగా, అత్యంత చులకనగా చూస్తున్నది నేటి పౌర సమాజం. సెక్స్ వర్కర్లకు కనీస గౌరవం, మర్యాద, భద్రత, మానవ హక్కులు లేని సమాజంలో మనం ఉన్నాం. రెండు పూటల రెండు ముద్దలు తినడానికి పడుపు వృత్తి ఊబిలోకి లాగేయపడతారు మహిళలు. వేశ్య వాటికలు విటులకు మాత్రమే శారీరక సుఖాలను అందించే కేంద్రాలు. పువ్వును నలిపేస్తూ రాక్షస ఆనందాన్ని పొందే మహానుభావులు ఉన్న సమాజంలో వ్యభిచారం కొనసాగుతూనే ఉంటుంది. తమను తాము పోషించుకోవడానికి వేరే మార్గాలు లేకపోవటంతో పడుపు వృత్తి ఊబిలో చిక్కిన వారే అధికంగా ఉన్నారు. విడాకులు తీసుకున్న మహిళలు, సమాజ ఆదరణ కోల్పోయిన వారు, కుటుంబాల నుంచి వెలి వేయబడిన మహిళలు, బలవంతంగా ఈ వృత్తిలోకి లాగబడిన మహిళలు లేదా కౌమార యువతులు వ్యభిచారమే ఒక వృత్తిగా ఒళ్లను అమ్ముకొని, అయిష్టంగా, మరో మార్గం లేక కొనసాగుతున్నారు. సెక్స్ వర్కర్ల వృత్తి వల్ల హెచ్ఐవి-ఏయిడ్స్‌తో పాటు ఇతర సుఖ వ్యాధులు విస్తరిస్తున్నాయి.

**సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 50 ఏండ్లు:**

ప్రపంచ చరిత్రలో సెక్స్ వర్కర్స్ హక్కుల పోరాటానికి 50 ఏండ్లు నిండాయి. 02 జూన్ 1975న ఫ్రాన్స్‌లోని లయాన్ ప్రాంత సెయింట్-నిజియర్ చర్చ్ వద్ద సెక్స్ వర్కర్లు ఏకమై తమ భద్రత, గౌరవం, మర్యాద, శ్రామిక హక్కులు, కనీస మానవ హక్కుల కోసం 8-రోజుల పాటు ఆందోళన చేపట్టడం కారణంగా వేశ్యల సమస్యల పట్ల ప్రపంచ దేశాలు ఆలోచించడం ప్రారంభించాయి. ఈ సంఘటనను గుర్తుగా ప్రతి ఏట 02 జూన్‌న "అంతర్జాతీయ సెక్స్ వర్కర్స్ దినం(ఇంటర్నేషనల్ సెక్స్ వర్కర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. సెక్స్ వర్కర్లు కూడా సామాన్య మనుషులే అని, అయిష్టంగా బతకడం కోసం అంటూ పడుపు వృత్తి లోకి దిగాల్సి వచ్చిందని వారికి కూడా మానవ హక్కులు ఉంటాయని గమనించాలి. వేశ్యల పట్ల నీచమైన భావనలు,ఆ వృత్తి పట్ల అసహ్యకర ఆలోచనలను కలిగి ఉన్న పౌర సమాజం, ఆ వృత్తిలో నలుగుతున్న మహిళల పట్ల కనీస గౌరవం చూపించడం, వారికి అవగాహన కల్పించడం, వారి ఆరోగ్యానికి రక్షణ గొడుగులు పట్టడం, వారి పిల్లలకు కనీస అవసరాలు తీర్చడం జరగాలి.

**భారత్‌లో భారీ లౌంగిక వాణిజ్య పరిశ్రమ:**

భారత దేశంలో షరతులతో కూడిన పరిమిత స్థాయి వ్యభిచారం చట్టబద్ధమైనదే అయినప్పటికీ వేశ్యా గృహాల కోరడం, వాటిని స్వంతం చేసుకోవడం, నిర్వహించడం, హొటల్‌లో వ్యభిచారం, పిల్లల వ్యభిచారం, పింపింగ్, పాండరింగ్, క్రాలింగ్ లాంటివని మాత్రం చట్టవిరుద్ధం. 2016 వివరాల ప్రకారం భారత్‌లో దాదాపు 6,57,829 మంది వేశ్యలు ఉన్నారని, వీరిలో 35 శాతం వరకు 18 ఏండ్ల లోపు యువతులు ఉండవచ్చని అంచనా.ఇతర అనధికారిక అంచనాల ప్రకారం మరో 3 మిలియన్ల మంది సెక్స్ వర్కర్లు ఉన్నారని తెలుస్తున్నది. 1997 నుంచి 2004 మధ్యలో వేశ్యల సంఖ్య 50 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద వాణిజ్య లైంగిక పరిశ్రమగా పరగణించబడుతూ బహుళ బిలియన్ డాలర్ల విలువైనదిగా గుర్తించబడుతున్నది. ఇది సెక్స్ టూరిజంలో కూడా అమితంగా ఆకర్షిస్తున్నది. భారత్‌లో వ్యభిచారం వివిధ రూపాల్లో వ్యక్తం అవుతున్నది. వేశ్యా గృహాలు, వీధుల్లో నిలబడి విచులను ఆకర్షించే వ్యభిచారాలు, టెలీఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ ఇచ్చే కాల్ గర్ల్స్, వినోదం కోసం అందుబాటులో ఉండే ఎస్కార్ట్ ఏజెన్సీలు, ప్రైవేట్ నివాసాలు, మసాజ్ - స్పా పార్లర్లు, హొటళు ,,నైట్ క్లబ్బులు,బార్లు, వర్చువల్/సైబర్/ఫోన్ సెక్స్ సేవలు, నృత్యకారుల రూపంలో దేవదాసీలు, లైంగిక అక్రమ రవాణా, తవైఫ్ సంస్కృతులు లాంటి రూపాల్లో వ్యభిచార వృత్తి కొనసాగుతున్నది.భారత్‌లోని సోనాగాచి-కోల్‌కతా, కామాతిపురా -ముంబై, బుధ్వర్‌పేట్ - పూణె, ముజఫర్‌పూర్, వారణాసి, న్యూఢిల్లీ, నాగ్‌పూర్, గ్వాలియర్, ప్రయాగ్‌రాజ్ లాంటి జిల్లాల్లో రెడ్-లైట్ ఏరియాలు ఉన్నాయి.వ్యభిచార వృత్తిని ప్రభుత్వాలు క్రమంగా తగ్గించడానికి కృషి జరగాలని, పడుపు వృత్తి ఎన్నటికీ సమాజ గౌరవాన్ని పొందలేదని,కనీసం వారి తర్వాత తరం అయినా సన్మార్గంలో నడవడానికి తగు చేయూతను అందించాలని కోరుకుందాం, సెక్స్ వర్కర్లు లేని సమాజాన్ని నిర్మిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సీపీఐ డిమాండ్



**అనంతపురం ప్రతినిధి: 01** యాడికి అర్హులైన నిరు పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని సోమవారం భారతకమ్యూ నిస్టు పార్టీ ఏపీ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్. తెలిపారు యాడికి సిపిఐ మండల మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు.. మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇసుక, ఇనుము సిమెంటు ధరలు పెరగడం వల్ల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లపై గ్రామ సచివాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దశలవారీగా ఉద్యమం చేశామని, కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపి ఇంతవరకు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు. వెంటనే ఇంటి స్థలాల దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకై సోమవారం తహశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మండల వ్యాప్తంగా కార్యకర్తలు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలురు లక్ష్మయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు,సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి సిపిఐ నాయకులు గరిడి శివన్న, ఆంజనేయులు, వెంకటస్వామి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జూన్ 4న జరగబోయే వెన్నుపోటు దినం నిరసన పోస్టర్ ఆవిష్కరన



**ఆదోని ప్రతినిధి: 01** ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆదేశాల మేరకు సోదరుడు బుసినే వెంకటేష్ ఆలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు కూటమి ప్రభుత్వ అక్రమ అన్యాయ, నిరంకుశ పరిపాలనకు నిరసనగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జూన్ 4వ తారీఖునజరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఆలూరునియోజకవర్గం ఎమ్మెల్యే బుసినేవిరుపాక్షి సోదరుడుబుసినేబివెంకటేష్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, జడ్పిటిసి లు, కన్వీనర్ లు, కో కన్వీనర్ లు ఎం పి పి లు, వైస్ ఎం పిపి లు గ్రామ సర్పంచులు, మండల నాయకులు, ఎంపీటీసీలుముఖ్య నాయకులు YSRCP పార్టీ శ్రేణులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు బి వి ఆర్ అభిమానులు పాల్గొన్నారు

# అక్కంపల్లి గ్రామం లో అమ్మలదిన్నె కుళ్ళాయప్ప కు ఘన సన్మానం





**అనంతపురం :01:** అనంతపురం జిల్లా రూరల్ అక్కంపల్లి గ్రామం లో శ్రీ కోదండ రామ చెక్క భజన కళాకారుల అభి వృద్ధి సంఘం ఆధ్వర్యం లో 31 వ తేదీ రాత్రి జరిగిన గజ్జలపూజ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న అమ్మలదిన్నె కుల్లాయప్పకు తన శిష్యుడు చెక్క భజన గురువు తుంపెర మల్లికార్జున తన గురువు అయినటువంటి అమ్మల దీన్నే కుల్లాయప్పకు పట్టు వస్త్రాలు పట్టు శాలువా తో ఘనంగా అక్కంపల్లి గ్రామస్తులు గ్రామ పెద్దలు మరియు కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేసినటువంటి నవ్యాంధ్ర టాలెంట్ హెచ్ కె టి వి సిఓ యడ్ల వెంకట్రావు మరియు ప్రముఖ జానపద కళాకారుని రేలా రేలా విన్నర్ కృష్ణవేణి పట్టు శాలువా పూలహారంతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా అమ్మల దిన్నె కుళ్ళాయప్ప యడ్ల వెంకట్రావు కృష్ణవేణి అక్కం పల్లి గ్రామ పెద్దలకు గ్రమస్తు లకు ధన్య వాదములు తెలిపారు ఈ కార్యక్రమం లోచెక్క భజన గురువు మల్లికార్జున కమిటీ పెద్దలు టి మాబు పెద్ద బుషింగప్ప కాకె ఇమాములు చిన్నకాషీమ్ బి అంజినేయలు కళాకారులు కాటమయ్య సుదర్శన్ కంబగిరి విజయ్ ప్రతాప్ అనంద్ మధు డ్యాన్సర్ లు ప్రియ పూజిత తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?

నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించొచ్చన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.

**పసిపిల్లలు**

వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మొహం తిప్పు కుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరి పడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణు లకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

**ఎంత మేర?**

పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

**అన్ని రుచులు**

కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

**ఏడాది తర్వాత...**

ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

**తక్కువ ఫ్యాట్**

పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాటకూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

**ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి**

పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల



ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది. ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

**హెల్తీ బ్రేక్ ఫాస్ట్**

నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్, గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎంఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

**అల్పాహారం ఆప్షన్స్**

మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

**ధాన్యాలు(గ్రెయిన్స్)**

ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

**పండ్లు, కూరగాయలు**

వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

**ఫ్యాట్స్, నూనెలు**

చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

**పాలు, పాల పదార్థాలు**

పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

**మాంసం, బీన్స్**

మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది.

ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్ను వాడుకోవచ్చు.

**ఎంత మేర పాలు అవసరం?**

2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

**అనారోగ్యంతో ఉన్నప్పుడు...**

అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చుకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

**పోషకాహారంతో కూడిన భోజన నమూనా**

ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

**గోధుమలు వద్దు**

చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

**శారీరక కదలికలు**

పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

**వేటిలో ఏ పోషకాలు**

పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

**ప్రొటీన్స్**

శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, ఆక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

**కార్బోహైడ్రేట్స్**

శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

**ఫ్యాట్స్**

కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హోల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

**క్యాల్షియం**

ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భీమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకా పురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...

**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి



ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.


**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా




యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు. మీరు మాట్లాడుతుండగానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్బుక్ వంటి యాప్ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్కి ఫ్రెండ్ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్లో, రిమోట్ యాక్సెస్ ట్రోజన్లు )లో మాల్వేర్ను దాచిపెడతారు. ఈ మాల్వేర్తో స్కామర్లు మీ ఫోన్ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

## మద్నూర్1998/99పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



**మద్నూర్:జూన్01,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో చిన్నప్పుడు కలిసి చదువుకొని పలు రంగాల్లో స్థిర పడి సరిగ్గా 25 సంవత్సరాలకు పూర్వ విద్యార్థులు కలుసుకున్న సంఘటన ఆదివారం రోజున మధ్యాహ్నం మద్నూర్ మండల కేంద్రంలోని హైస్కూల్లో నిర్వహించారు. 1998-99 బ్యాచ్ మెంట్ పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా కలుసుకుని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గంగారం, లక్ష్మయ్య, మనోహర్, కాషాగౌడ్, సునీల్, నరేంధర్, రమేష్, భారత్ భూషణ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి పీడికె రాజన్న దొర జన్మదిన వేడుకలు

**సాలూరు జూన్ 1,**
ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, పిడికె రాజన్న దొర జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానుల కోలాహలంతో ఘనంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం రాబోతుందని,
నిజాయితీగా పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారన్నారు.సాలూరు నియోజకవర్గం లో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు, ఉద్యోగులు , మున్సిపల్ చైర్ పర్సన్ పువల ఈశ్వరమ్మ, వార్డ్ కౌన్సిలర్లు, పట్టణంలో ఉన్న వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఏఎంసీ చైర్ పర్సన్ దండే అనంత కుమారి, మన్యం జిల్లా గ్రంథాలయం మాజీ చైర్పర్సన్ రెడ్డి పద్మావతి, నాలుగు మండలాల ఎంపీపీలు, నియోజకవర్గంలో నాలుగు మండలాల కార్యకర్తలు, నాయకులు వేల సంఖ్యలో జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.




## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి కల్వ మనోహర్



**కల్వకుర్తి:జూన్ 1**
గత 40 రోజులుగా కల్వకుర్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు శ్రీ లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారు చిన్నారులకు సంయుక్తంగా నిర్వహించిన గీతా పారాయణం కార్యక్రమం ముగింపు వేడుకలు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ కల్వ మనోహర్ మాట్లాడుతూ ఈరోజున సనాతన ధర్మం అమెరికా, యూరప్ లాంటి విదేశాల్లో ఎంతో గొప్పగా కీర్తించబడుతుంది కానీ, ఇక్కడి యువత పాశ్చాత్య పోకడ పోవడం వలన సనాతన ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేకపోతున్నారు. సనాతన ధర్మం యొక్క విలువలను చిన్నారులలో పెంపొందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్విరామంగా దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నేర్చుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని వచ్చే ఏడాది మరింత అద్భుతంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి చిన్నారులకు బహుమతులు అందచేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కల్వ మనోహర్ గారు సమయాన్ని డబ్బును వెచ్చించి ఎంతో మహోన్నతమైన కార్యక్రమం చేపట్టారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి ఎంతో అదృష్టం ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, వరలక్ష్మి, తిరుపతయ్య, బృంగి శీను, రవిచంద్ర, కొండూరు శీను, నరెడ్ల శేఖర్ రెడ్డి, కల్వ హరి, నర్సిరెడ్డి, గన్నోజు బాబిదేవ్, బోడ యాదగిరి, చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పాల్గొన్నారు

## బంగారమ్మ తల్లి అమ్మవారుని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ చంద్ర

**పార్వతిపురం మన్యం జిల్లా : జూన్ 1,**
పార్వతీపురం బంగారమ్మ కాలనీలో టిడిపి నాయకులు,కార్యకర్తలుతో కలిసి బంగారమ్మ తల్లి అమ్మవారును దర్శిం చుకుని పండుగలు ప్రశాంతంగా జరగాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రార్థించారు. అలాగే కమిటీ సభ్యులతో మాట్లాడి ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. అనం తరం బంగారమ్మ కాలనీలో అమ్మవారు పాలజంగిడిని తలపై పెట్టుకొని కాసేపు మోసి భక్తులను ప్రోత్సహించారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మీ సేవలు ప్రశంసనీయం : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు, జూన్1** సాలూరు గ్రామదేవత శ్రీ శ్యామలాంబ పండుగకు 18 లక్షల మంది ప్రజలు పాల్గొన్నారని,ఈ జాతర లో తమ సేవలు అందించిన వారిని ముఖ్యంగా సాలూరు మున్సిపాలిటీ వారికి,శానిటరీ సిబ్బందికి ,పోలీసుల కి,మీడియాకి దుస్సాలువ తో సన్మానం సన్మానం చేసి మగవారికి ప్యాంట్,షర్ట్ క్లాత్,ఆడవారికి చీర అందించారు.విద్యుత్ శాఖ వలన కొన్ని వార్డుల ప్రజలు ఇబ్బంది పడిన సంగతి వాస్తవమే అన్నారు.విద్యుత్ సిబ్బందికి కూడా సత్కారం జరిగింది.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.తదుపరి విందు భోజనం ఏర్పాటు చేశారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. జూన్. 01 :**పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు సోమవారం నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అన్నారు.అలాగే జూన్ 2వ తేదీన పరకాల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు.

## పేదలకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలి



**జోగులాంబ గద్వాల. అలంపూర్ జూన్ 1 :** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన ఇంగ్లీష్ విద్య దొరకదనే ఉద్దేశంతో పేద తల్లి తండ్రులు కూడా ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను ఇంగ్లీష్ విద్య కోసం చేర్పిస్తున్నారని. విద్య హక్కు చట్టం 2009, సెక్షన్ 12 ప్రకారంగా ప్రైవేటు పాఠశాలలో పేద పిల్లలకు 25% ఉచితంగా సీట్లు ఫ్రీగా ఇచ్చే వెసులు బాటు ఉన్న కూడా జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలలో ఒక్క సిటు కూడా పేదలకు ఇవ్వడం లేదని .ఇవ్వక పొగ 20 వేలు 30 వేలు,50 వేలు,లక్ష దాక అధిక ఫిజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని అన్నారు, ఈ సంవత్సరం నుండి కచ్చితంగా ప్రైవేటు పాఠశాలల్లో 25% ఫ్రీ సీట్లు పేద పిల్లలకి ఇవ్వాలని డిమాండ్ చేశారు , ఇదివరకే జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని . కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ సంవత్సరం నుండి ఫ్రీ అడ్మిషన్స్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు , పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల ఫిజులు చెల్లించాల్సిన అవసరం లేదని .మాచర్ల ప్రకాష్ అన్నారు.

## పొగాకు పంటను కొనుగోలు చేయాలి




**జోగులాంబ గద్వాల. అలంపూర్ జూన్ 1 :** రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని, పొగాకు కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రైతు కష్టపడి పండించిన పొగాకు పంటను కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, రైతులు పండించిన పొగాకు పంటను పూర్తి మొత్తంలో కొనుగోలు చేయాలని ఆ యన డిమాండ్ చేశారు. పొగాకు పంటను తీసుకురావడానికి రైతుకు తట్లు ఇవ్వకుండా, తీసుకెళ్లిన తర్వాత గేటు పాస్ ఇవ్వకుండా మరియు
మీ గోదాములు నిండాయనే ఉద్దేశంతో నాణ్యతను సాకుగా చూపుతు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. అవసరమైతే పొగాకు రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడానికి పోరాటం చేస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, కార్తీక్ గోపాల్ మల్దకల్, ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

### అమరుల త్యాగఫలం


## ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం



**ఓదెల: జూన్ 1** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనుర్ రైల్వే గేట్ వద్ద తెలంగాణా అమరవీరులకు కొవ్వత్తులు వెలిగించి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల , అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని వారి త్యాగాలు మరువలేనివి అని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం అమరవీరుల ఆత్మబలిదానాలు , ఉద్యమకారుల,త్యాగాల వల్ల రాష్ట్రం వచ్చిందన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో
రాష్ట్రం కోసం అమరులైన వారికి కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించడం జరిగింది అని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిట్టల కొమురయ్య ,మాడిశెట్టి శంకర ,బండారి చంద్రయ్య ,జిగురు రాజేందర్,తొట్ల ఉదయ్ ,చిక్కుడు మధుకర్ ,యాదగిరి రమేష్ ,కర్రె మధు,తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సేవ చేయాలనే ఆలోచన గొప్పది: రాజ్ కుమార్ రెడ్డి

### ఆర్మీ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ను అందజేత



**నారాయణపేట: జూన్ 01:**వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అభ్యర్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఆర్మీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సాయంత్రం స్టడీ మెటీరియల్ ను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలనే సంకల్పం చాలా గొప్పదని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రవికుమార్ గౌడ్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆర్మీ ఆంజనేయులు, అధిక సంఖ్యలో అభ్యర్థులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, నందుకుమార్, నాగురావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు రూ.60వేల ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట: 1 జూన్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో బాధి తులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజే శారు.ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన కొట్టం కుమారస్వామి, చెరుపెల్లి కొమ్మాలకు సుమారు రూపాయలు 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు నర్సంపేట శాసనసభ్యులు దంతి మాధవరెడ్డి సహకారంతో బాధితులకు ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహారావులు, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్, యువ నాయకులు రాజశేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణంలో రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ




**నర్సంపేట:1 జూన్**
వరంగల్ జిల్లా,నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుర్ర ఆనంద్ మొగిలి ప్రతాపరెడ్డి మండల యుగంధర్ అధ్యక్షతన (ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ) తెలంగాణ రైతు కూలీ సంఘం అనుబంధం మరియు అఖిల భారత రైతు కూలి సంఘం, రైతు కూలీ సంఘం (ఆర్సిఎస్) సంఘాలు సదస్సును నిర్వహించారు. దేశంలో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు హత్యాకాండను తక్షణమే ఆపాలనీ, అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలనీ, మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపాలని, ఆదివాసీలపై మావోయిస్టులపై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిజే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వం సీజ్ ఫైరింగ్ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని,1/70, పెసా, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు చేయాలని, ఆదివాసీల భూమి హక్కును ప్రశ్నించే హక్కును, జీవించే హక్కును పోరాడే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాయడాన్ని నిరసిస్తూ ఈ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటి నాయకులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ:నాడు బ్రిటిష్ తెల్లదొరలు అటవీ ఖనిజ సంపదలను దోచుకొని వెళ్తుంటే ఆదివాసీలు, గిరిజనులు ఎదురు తిరిగారు. భారతదేశంలోని అటవీ ఖనిజ సంపదను వజ్రాలను, బంగారుగనులను సైతం బ్రిటిష్ వారు కొల్లగొట్టారు. నాడు బ్రిటిష్ వారి దాష్టికాన్ని కొమురం భీం, బీర్సా ముండా, రాంజీ గోండు, అల్లూరి, ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ తదితరులు ప్రశ్నించారు, ఎదిరించారు.ఈ కార్యక్రమంలో మూడు రైతుకూలీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అరుణోదయ కళాకారులు సునీల్, రాజేందర్, పాపన్న , రామచందర్, విక్రమ్, ఎలన్న, దేవేందర్, మోడేమ్ శ్రీలత, ఈర్ల పద్మ, ప్రజా సంఘాల నాయకులు భూమా అశోక్, తీరెల్లి రామచందర్, అనిల్ కుమార్, చంద్రగిరి శంకర్, వెల్డింగ్ రాజు, నర్సింగరావు, మధు, సాంబరాజు, జీవన్, కుమారస్వామి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జులై నెలలో ఈ రాశులవారికి కష్టాల సునామీ తప్పదు



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం బృహస్పతి మిధున రాశిలోకి మే 14వ తేదీన ఉదయం 11 గంటల 20 నిమిషాలకు ప్రవేశించింది. ప్రస్తుతం మిధున రాశి లోనే సంచారాన్ని సాగిస్తుంది. అటువంటి బృహస్పతి మిధున రాశిలో అస్తమించి మళ్లీ ఉదయిస్తుంది. మిధున రాశిలో బృహస్పతి ఉదయం జూలై 14 వ తేదీన జరగబోతుంది. జూలై 14 వ తేదీన బృహస్పతి ఉదయం మిధున రాశిలో జరగడం చాలా అరుదైన యాదృచ్ఛికం.జులైలో వీరికి కష్టాలుఇది దాదాపు 500 ఏళ్ల తర్వాత జరుగుతున్న యాదృచ్ఛికం. ఇక ఇదే సమయంలో జూలై 13వ తేదీన శని తిరోగమన సంచారం చేయబోతోంది. మీనరాశిలో శని తిరోగమన సంచారం కూడా అరుదైన యాదృచ్ఛికం. ఇది కొన్ని రాశుల వారికి మంచి ఫలితాలను ఇస్తుంటే, మరికొన్ని రాశుల వారికి చెడు ఫలితాలను ఇస్తుంది.
బృహస్పతి ఉదయం, శని తిరోగమనం కారణంగా దుష్ప్రభావాలను ఎదుర్కొనే రాశులు ఏమిటి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.జూలై మాసంలో చోటు చేసుకునే వివిధ పరిణామాల కారణంగా వృషభ రాశి జాతకులకు కష్టాలు రాబోతున్నాయి. ఈ సమయం వీరికి ప్రతికూలంగా ఉండబోతుంది. ఈ సమయంలో పెట్టుబడులు పెడితే నష్టాలు వచ్చే అవకాశం ఉంది. వృషభ రాశి వారి ఖర్చులు ఊహించని విధంగా పెరిగిపోతాయి. ఉద్యోగాలు చేసేవారు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటారు. పరిస్థితులు ఏమాత్రం అనుకూలించవు.మిధున రాశిమిధున రాశి వారికి కూడా ఈ సమయంలో చెడు ప్రభావం ఉంటుంది. జూలై నెల వీరు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. కొత్త పనులు ఏవి ప్రారంభించకపోతేనే మంచిది. ఆర్థికపరంగా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ సమయం మిధున రాశి వారికి కష్టకాలం.

# మరో రెండు రోజుల్లో నా కల.. నా వాగ్దానం నిజం కాబోతున్నాయి..!

ఒలింపిక్ విజేత లొవ్లీనా బొర్గొహెయిన్ తన కలను సాకారం చేసుకోబోతోంది. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న లొవ్లీనా త్వరలోనే బాక్సింగ్ అకాడమీని ప్రారంభించనుంది. తమ ప్రాంతంలోని యువ బాక్సర్లకు ప్రపంచ స్థాయి వసతులతో కూడిన మెరుగైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఆమె గువాహటిలో కొత్త కోచింగ్ సంస్థను మొదలు పెట్టనుంది. ఈ అకాడమీని మంగళవారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మప్రారంభించున్నారు.'ఈ అకాడమీ ఒక శిక్షణ కేంద్రం మాత్రమే కాదు. దీంతో నా కల సాకారం అవ్వడమే కాదు నేను చేసిన వాగ్దానం కూడా నెరవేరనుంది. బాక్సింగ్ రింగ్‌లో



అడుగుపెట్టాలనుకుంటున్న ఎందరో యువతీ యువకులకు శిక్షణ ఇవ్వాలనుకున్న నా కోరిక త్వరలోనే నిజం కాబోతున్నది' అని టోక్యో విశ్వ క్రీడల్లోకాంస్యతోమెరిసిన లొవ్లీనా వెల్లడించింది.

## క్రికెటర్ రింకు సింగ్- ఎంపీ ప్రియా సరోజ్ పెళ్లి ముహూర్తం ఫిక్స్..!

జౌన్‌పూర్‌లోని మచ్లిషహర్ ఎంపీ ప్రియా సరోజ్ సింగ్, ప్రముఖ క్రికెటర్ రింకు సింగ్ పెళ్లి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. వీరిద్దరి నిశ్చితార్థం ఈ నెల 8న లక్నోలో జరుగనున్నది. ఇక వివాహం నవంబర్ 18న వారణాసిలోని హోటల్ తాజ్‌లో జరుగనున్నది. ఈ వివాహ వేడుకకు క్రికెటర్లతో పాటు సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలు హాజరు కానున్నారు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున ఆడుతున్న అలీగఢ్‌కు చెందిన రింగు సింగ్ ప్రియాను వివాహం చేసుకోనున్నారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన ప్రియా సరోజ్ తండ్రి కెరాకట్ అసెంబ్లీ స్థానం నుంచి ఎస్పీ ఎమ్మెల్యే అయిన తుఫానీ సరోజ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.అలీగఢ్‌లో రింకు కుటుంబాన్ని కలిశానని ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబ సభ్యులు వివాహానికి సిద్ధంగా ఉన్నారని.. ఐపీఎల్ తర్వాత వివాహం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎంగేజ్‌మెంట్ వేడుక తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. సంప్రదాయబద్ధంగా



వివాహం జరుగుతుందని.. దేశవ్యాప్తంగా ప్రముఖ రాజకీయ నాయకులు, క్రికెటర్లు, సినీ తారలు హాజరవుతారన్నారు. ప్రియా సరోజ్ వృత్తిరీత్యా న్యాయవాది కాగా.. ప్రియా, రింకు ఇద్దరికి పరిచయం ఉంది. పరిచయం స్నేహంగా.. ఆ తర్వాత ప్రేమగా మారింది. వీరిద్దరి పెళ్లికి ఇరు కుటుంబాలు సైతం అంగీకరించాయి.రింకు సింగ్ 1997 అక్టోబర్ 12న అలీఘగ్‌లోని చాలా సాధారణ కుటుంబంలో జన్మించాడు. అతడి తండ్రి ఖాంచంద్ర గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్లు పంపిణీ చేసేవాడు. రింకు సైతం తండ్రికి సహకారం అందిస్తుండే వాడు. పేదరికం నుంచి వచ్చినా క్రికెట్‌ను కెరియర్‌గా ఎంచుకొని టీమిండి యాకు ఎంపికయ్యాడు. ఐపీఎల్‌లో 2023 సీజన్‌లో కేకేఆర్ తరఫున అద్భుత ప్రదర్శన చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ తర్వాత టీ20 క్రికెట్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. వన్డే జట్టులోనూ చోటు దక్కించుకున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కేకేఆర్ రూ.13కోట్లకు రిటైన్ చేసుకుంది. రింకు సింగ్‌ని 2017లో కింగ్స్‌లెవెన్ పంజాబ్ రూ.10లక్షలు కొనుగోలు చేసింది. ఆ సమయంలో తుది జట్టులో చోటు దక్కలేదు. 2018 సీజన్లో కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.80 లక్షలకు తమ జట్టులో చేర్చుకుంది. ప్రస్తుతం రింకు వార్షిక ఆదాయం దాదాపు రూ.60 నుంచి రూ.80లక్షల ఆదాయం ఉంటుందని అంచనా. 2024 రింకు సింగ్ ఆస్తులు దాదాపు రూ.8 కోట్లుగా అంచనా.

# కబడ్డీ సంఘంలో కోట్లు గోల్‌మాల్

**హైదరాబాద్,** ఆట ప్రతినిధి: తెలంగాణ కబడ్డీ సంఘంలో అలజడి! కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి, జాతీయ కబడ్డీ ప్లేయర్ తోట సురేశ్ సంచలన విషయాలు వెలుగులోకి తీసుకొచ్చాడు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, కోశాధికారి కేబీ శ్రీరాములు గత 40 ఏండ్లుగా అక్రమాలు చేస్తున్నారని శనివారం అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో సురేశ్ ఫిర్యాదు చేశాడు. 2020 నుంచి 2024 వరకు అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించిన సురేశ్..గత కొన్నేండ్లుగా కొనసాగుతున్న అవినీతి అక్రమాలను బహిర్గతం చేశాడు. అంతర్‌జిల్లా కబడ్డీ టోర్నీల కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు వారికి చేరకుండా జగదీశ్వర్‌యాదవ్, శ్రీరాములు దుర్వినియోగం చేశారని తన



ఫిర్యాదులో పేర్కొన్నాడు.సాట్స్ నిధులను పక్కదారి పట్టించడమే కాకుండా సంఘానికి అధికారిక ఖాతా ఉన్నప్పటికీ మరో అనధికారిక ఖాతా ద్వారా 60 లక్షలు విత్‌డ్రా చేశారని సురేశ్ ఆరోపించాడు. ఇదిలా ఉంటే సూర్యాపేటలో 2021లో జరిగిన జాతీయ జూనియర్ కబడ్డీ టోర్నీకి కేటాయించిన రూ.1.20 కోట్లను వృథా చేశారని, అందులో రూ.50 లక్షలు వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు ఫిర్యాదులో పొందుపరిచాడు. దీనికి తోడు తెలంగాణ ప్రీమియర్ కబడ్డీ లీగ్ కోసం ఒక సంస్థ ఇచ్చిన 20 లక్షల నిధులను జిల్లా సంఘాలకు ఇవ్వకుండా వాడుకున్నారని పేర్కొన్నాడు. ఏజీఎం, ఈసీ సమావేశాలు లేకుండానే కీలక నిర్ణయాలు తీసుకున్నారని సురేశ్ తెలిపాడు. సంఘంలో నిధుల దుర్వినియోగంపై జగదీశ్వర్‌యాదవ్, శ్రీరాములును ప్రశ్నించినందుకు తనను బెదిరిస్తూ మహబూబాబాద్ జిల్లా అసోసియేషన్ నుంచి తొలిగించారని సురేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. అసోసియేషన్ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదని అన్నాడు. దీనిపై వెంటనే విచారణ చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు.

# సాత్విక్ జోడీ పోరు ముగిసె



**సింగపూర్:** సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి పోరాటం ముగిసింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్, చిరాగ్ జోడీ 21-19, 10-21, 18-21తో మలేషియాకు చెందిన ఆరోన్ చియా, సోహ్ వుయ్ యిక్ చేతిలో ఓటమి పాలైంది. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన సాత్విక్, చిరాగ్ సెమీస్‌లో అదే జోరు కొనసాగించలేకపోయారు. 64 నిమిషాల్లో ముగిసిన పోరులో తొలి గేమ్‌ను దక్కించుకున్న ఈ మాజీ వరల్డ్ నంబర్‌వన్ జోడీ వరుస గేములను చేజార్చుకుని ఓటమివైపు నిలిచారు. ఇటీవలే గాయం నుంచి తేరుకుని తొలిసారి బరిలోకి దిగిన సాత్విక్, చిరాగ్ జంట అంచనాలకు మించి రాణించింది. క్వార్టర్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ జోడీని ఓడించిన ఈ స్టార్ ద్వయం సెమీస్ గండాన్ని దాటలేకపోయింది. ఈ మ్యాచ్‌కు ముందు ముఖాముఖి పోరులో 3-9తో పోటీకి దిగిన సాత్విక్, చిరాగ్‌కు నిరాశే

# భారత్‌కు 24 పతకాలు

### సచిన్, పారుల్ వెండి వెలుగులు
### మహిళల 4100లో నిత్యకు కాంస్యం
### ముగిసిన ఏషియన్ అథ్లెటిక్స్‌చాంపియన్‌షిప్



**గుమి(దక్షిణకొరియా):** ప్రతిష్ఠాత్మక ఏషియన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను భారత్ ఘనంగా ముగించింది. అంచనాలకు మించి రాణిస్తూ భారత అథ్లెట్లు 24 పతకాలతో సత్తాచాటారు. టోర్నీ మొత్తమ్మీద భారత్ 8 స్వర్ణాలు, 10 రజతాలు, 6 కాంస్య పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. చైనా(19 స్వర్ణాలు, 9 రజతాలు, 4కాంస్యాలు), జపాన్(5 స్వర్ణాలు, 11 రజతాలు, 12 కాంస్యాలు) వరుసగా ఒకటి, మూడు స్థానాలు కైవసం చేసుకున్నాయి. పోటీలకు ఆఖరి రోజైన శనివారం వేర్వేరు ఈవెంట్లలో మన అథ్లెట్లు ఆరు పతకాలు ఖాతాలో వేసుకున్నారు.మహిళల 4%శ%100 మీటర్ల రిలే రేసులో తెలంగాణ యువ అథ్లెట్ నిత్య గందె, అభినయ రాజరాజన్, స్నేహ ఎస్ఎస్, సర్బనీ నందతో కూడిన భారత బృందం సీజన్ బెస్ట్ నమోదు చేస్తూ 43.86సెకన్ల టైమింగ్‌తో రెండో స్థానంతో రజత పతకం దక్కించుకుంది. చైనా(43.28సె), థాయ్‌లాండ్(44.26సె) వరుసగా స్వర్ణ, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాయి. ఈ పోటీలో నిత్య అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రజతం దక్కడంలో కీలకమైంది. ప్రతిష్ఠాత్మక ఏషియన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌ను భారత్ ఘనంగా ముగించింది. అంచనాలకు మించి రాణిస్తూ భారత అథ్లెట్లు 24 పతకాలతో సత్తాచాటారు.మరోవైపు మహిళల 5000మీటర్ల రేసులో పారుల్ చౌదరి 15:15:33సెకన్ల టైమింగ్‌తో రజతం ఖాతాలో వేసుకుంది. పురుషుల జావెలిన్‌త్రోలో సచిన్ యాదవ్ 85.16మీటర్ల దూరంతో రజతం సొంతం చేసుకున్నాడు. పురుషుల 200మీటర్ల రేసును అనిమేశ్ కుజుర్ జాతీయ రికార్డు టైమింగ్ 20.32 సెకన్లతో కాంస్యం కైవసం చేసుకున్నాడు. మహిళల 800మీటర్ల రేసులో పూజ తన అత్యుత్తమ వ్యక్తిగత టైమిం గ్(2:01:89సె)తో కాంస్యం దక్కించుకోగా, 400మీటర్ల హర్డిల్స్‌లో విత్యరామ్‌రాజ్ కాంస్యం కైవసం చేసుకుంది.

# మూడు వికెట్లతో మెరిసిన ముకేశ్.. పట్టుబిగిస్తున్న భారత ఏ జట్టు..!

ఇంగ్లండ్ గడ్డపై జరుగుతున్న నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత పేసర్ ముకేశ్ కుమార్ (3-56) చెలరేగుతున్నాడు. ఆతిథ్య ఇంగ్లండ్ లయన్స్ కు షాకిస్తూ స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు తీశాడీ స్పీడ్‌స్టర్. దాంతో, ఒకదశలో పటిష్ఠ స్థితిలో ఉన్న ప్రత్యర్థి కాస్త.. పట్టు కోల్పోయింది. మాక్స్ హోల్డెన్(101) సెంచరీ బాదినప్పటికీ ముకేశ్ విజృంభణత భారత ఏ జట్టు మళ్లీ పోటీలోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో లంచ్ సమయానికి 5 వికెట్ల నష్టానికి 333 పరుగులు చేసింది ఇంగ్లండ్ లయన్స్. అయితే.. ఇంకా 224 పరుగులు వెనకబడే ఉంది.ఓవైపు సహచరులు విఫలం అవుతున్నా.. ఓపెనర్ టామ్ హైన్స్(142 నాటౌట్) మాత్రం జిడ్డలా క్రీజులో పాతుకుపోయాడు. భారత బౌలర్లను విసిగిస్తున్న



ఈ యంగ్‌స్టర్ జట్టును ఒడ్డున పడేయాలని లక్ష్యంతో ఉన్నాడు. 131 వద్ద రెండో వికెట్ పడిన తర్వాత మ్యాక్స్ హోల్డెన్(101)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు హైన్స్. శతకాలతో చెలరేగిన ఈ ఇద్దరూ జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపారు.

# మే నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2లక్షల కోట్లు.. గత ఏడాది కంటే 16శాతం పెరుగుదల

జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో వసూలయ్యాయి. మే నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2,01,050 కోట్లకు చేరాయని ఆర్థిక మంత్రిత్వశాఖ డేటా పేర్కొంది. గత సంవత్సరంతో పోలిస్తే 16.4శాతం ఎక్కువ. ఏప్రిల్ నెలలో వార్షిక ప్రాతిపదికన 12.6 శాతం పెరిగి రూ.2.37లక్షల కోట్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఏప్రిల్ 2025లో జీఎస్టీ వసూళ్లు రూ.2.37 లక్షల కోట్లతో ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరగా.. తాజాగా మే మాసంలోనూ రూ.2లక్షల కోట్ల మార్క్‌ని దాటడం విశేషం. ఆర్థిక మంత్రిత్వశాఖ విడుదల చేసిన డేటా ప్రకారం.. ఏప్రిల్ 2024లో జీఎస్టీ వసూళ్లు రూ.2.10లక్షల కోట్లు. జులై ఒకటి 2017 నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రెండోసారి అత్యధికంగా వసూలయ్యాయి. మార్చి 2025లో జీఎస్టీ వసూళ్లు రూ.1.96లక్షలు కాగా.. మార్చి నెలలో 9.9శాతం పెరుగుదల నమోదైంది.జూన్‌లో బ్యాంకులు 12 రోజులు బంద్..! ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయంటే..?మార్చిలో దేశీయ లావాదేవీల నుంచి జీఎస్టీ ఆదాయం 8.8శాతం పెరిగి రూ.1.49లక్షలకు చేరుకోగా.. దిగుమతి చేసుకున్న వస్తువల నుంచి వచ్చే ఆదాయం 13.56శాతం పెరిగి రూ.46,919 కోట్లకు




చేరుకున్నాయి. దేశీయ, దిగుమతి చేసుకున్న వస్తువుల నుంచి వచ్చే ఆదాయం 13.7శాతం పెరిగి దాదాపు రూ.1.50లక్షల కోట్లకు చేరుకున్నది. అదే సమయంలో దిగుమతులపై జీఎస్టీ ఆదాయం 25.2శాతం పెరిగి రూ.51,266 కోట్లకు చేరాయి. అదే సమయంలో నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.74 లక్షల కోట్లుగా ఉన్నది. ఇది గత సంవత్సరం మే నెలలో కంటే 20.4శాతం ఎక్కువ. అదే సమయంలో ఇక మొత్తం రీఫండ్ 2025 మే నెలలో 4శాతం తగ్గి రూ.27,210 కోట్లకు చేరింది. కేంద్ర జీఎస్టీ రూ.35,434 కోట్లు కాగా.. స్టేట్ జీఎస్టీ (%ూ+ూ%) రూ.43.902 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ దాదాపు రూ.1.09 లక్షల కోట్లు (ఇందులో రూ.44,735 కోట్లు దిగుమతులపై), సెస్ రూ.12,879 కోట్లుగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే మే 2024లో జీఎస్టీ వసూళ్లు రూ.1.72లక్షల కోట్లు. వినియోగదారులకు అలర్ట్.. నేటి నుంచి అమల్లోకి కొత్త రూల్స్‌ఈ సంవత్సరం మేలో రూ.2.10లక్షల కోట్లకుపైగా పెరిగింది. జీఎస్టీ వసూళ్లలో దేశవ్యాప్తంగా వృద్ధి కనిపించినా.. రాష్ట్రాలవారీగా గణనీయమైన తేడాలున్నాయి. డెలాయిట్ ఇండియా భాగస్వామి ఎంఎస్ మణి తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్నాటక, తమిళనాడు తదితర కీలక రాష్ట్రాలు 17 శాతం నుంచి 25 శాతం వరకు వృద్ధి నమోదయ్యాయి. అయితే, తెలంగాణ, ఏపీ, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఆరుశాతం వరకు మాత్రమే ఉన్నట్లు తెలుస్తుండగా.. మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ తదితర ఇతర రాష్ట్రాలు 10 శాతం వరకు వృద్ధి నమోదైంది. కాలానుగుణ ప్రభావం, లేదంటే రంగాల ఆధారిత కారణాలు ఉండవచ్చని.. దీనికి వివరణాత్మక డేటా విశ్లేషణ అవసరమన్నారు

# జూన్‌లో బ్యాంకులు పది రోజులు బంద్..! ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయంటే..?

జూన్ మాసంలో పది రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు సెలవుల జాబితాను ఆర్‌బీఐ విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో.. సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులు, ప్రత్యేక రోజులు, పండుగలు కలుపుకొని 12 రోజుల సెలవులు రానున్నాయి.బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ వీలుంటుంది. నగదు ఉపసంహరణ కోసం పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే వీలున్నది. పలుసేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలు కలుగుతుంది.బ్యాంకుల సెలవుల జాబితా..




జూన్ 1 : ఆదివారం సందర్భంగా హాలీడే.
జూన్ 6 : బక్రీద్ నేథ్యంలో కేరళలో బ్యాంకులకు హాలీడే.జూన్ 7 : బక్రీద్ సందర్భంగా దేశవ్యాప్తంగా సెలవు. గుజరాత్, సిక్కి, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్‌లో బ్యాంకులు ఓపెన్.జూన్ 8 : ఆదివారం సందర్భంగా సెలవు.జూన్ 11 : సంత్ కబీర్ జయంతి. సిక్కిం, మేఘాలయలో బ్యాంకులు బంద్.
జూన్ 14 : రెండోశనివారం సందర్భంగా హాలీడే.జూన్ 15 : ఆదివారం సందర్భంగా సెలవు.జూన్ 22 : ఆదివారం సందర్భంగా హాలీడే.జూన్ 27 : జగన్నాథ రథయాత్ర సందర్భంగా ఒడిశా, మణిపూర్‌లో సెలవులు.
జూన్ 28 : నాల్గో శనివారం సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్.
జూన్ 29 : ఆదివారం సందర్భంగా హాలీడే.
జూన్ 30 : శాంతి దినోత్సవం సందర్భంగా మిజోరాంలో హాలీడే.

# కార్ల సందడే..సందడి



**న్యూఢిల్లీ, మే 31:** దేశీయ రోడ్లపై మరిన్ని నూతన కార్లు దూసుకుపోవడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి పలు మాడళ్లను విడుదల చేసిన దేశీయ, అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థలు మరిన్ని మాడళ్లను విడుదల చేయడానికి రెడీ అవుతున్నాయి. జూన్ నెలలో నాలుగు నూతన కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. వీటిలో ఈవీతోపాటు ఎస్‌యూవీ, లగ్జరీ కార్లు ఉన్నాయి. దేశీయంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని టాటా మోటర్స్ సరికొత్త మాడల్‌ను పరిచయం చేస్తున్నది.ఈ వివరాలు %టాటా హారియర్ ఈవీఈ ఏడాది జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రదర్శించిన హారియర్ ఈవీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధమైంది టాటా మోటర్స్. జూన్ 3న విడుదలకానున్న ఈ మాడల్ ధర రూ.25 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించే ఈ మాడల్‌లో 10.25 ఇంచుల డిస్‌ప్లే, పనోరమిక్ సన్‌రూఫ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్‌తో 10 స్పీకర్లు, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, 360 డిగ్రీల కెమెరా, ముందు-వెనుక రియర్ పార్కింగ్ సెన్సార్, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారుచేసింది.ఎంజీ సైబర్‌స్టార్ మరో ఈవీని విడుదల చేయడానికి సిద్ధమైంది ఎంజీ. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్, డిస్‌ప్లేతో ఏసీ కంట్రోల్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, లెవల్-2 ఏడీఏఎస్ ఫీచర్, 77 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ 443 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది.ఎంజీ ఎం9ఎంజీ మరో మల్టీపర్పస్ వాహనమైన ఎం9ను పరిచయం మాడల్‌లో 90 కిలోవాట్ల బ్యాటరీతో సింగిల్ చార్జింగ్‌తో 400 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.ప్రత్యేక ఎడిషన్‌గా బెంజ్ కారుమెర్సిడెజ్ బెంజ్ నూతన ఏఎంజీ జీ 63 మాడల్‌ను ఆధునీకరించి మళ్లీ విడుదల చేస్తున్నది. వచ్చే నెల 12న విడుదలకానున్న ఈ మాడల్ ధర రూ.3.50 కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా. 4 లీటర్ల ట్విన్-టర్బో వీ8 పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారులో డ్రైవర్ వైపు 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, మధ్యలో 11.9 ఇంచుల మరో టచ్‌స్క్రీన్, కేవలం 10.9 సెకండ్లలో 200 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 318 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

# తనకి బతకాలని లేదనే బాధని రష్మికతో పంచుకున్న అభిమాని.. ఏం సలహా ఇచ్చిందంటే..!

ఛలో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులని పలకరించి ఆ తర్వాత మంచి విజయాలు అందుకొని బాలీవుడ్‌లోను సత్తా చాటుతుంది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్‌గా మారిన ఈ ముద్దుగుమ్మ గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండతో ఎఫైర్ విషయంలో ఎక్కువగా వార్తలలో నిలుస్తూ ఉంటుంది. అయితే రష్మిక ఈ స్థాయికి రావడానికి చాలా కష్టాలు పడింది. ఆమె జీవితం పూలపాన్పు ఏమీ కాదు. చిన్నప్పుడుఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ అమ్మడు ఎన్నో అవరోధాలని ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరింది. బాల్యంలో తన తల్లిదండ్రులు అద్దె కట్టలేక ఎన్నోసార్లు ఇళ్లు మారాల్సి వచ్చిందని, పేరెంట్స్ పడుతున్న కష్టాలు చూసి కనీసం ఓ బొమ్మ కొనివ్వమని కూడా అడిగేదాన్ని కాదంటూ అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే చిన్నప్పుడు పడ్డ ఆ ఆర్థిక కష్టాలే తనకు డబ్బు విలువ తెలియజేసేలా చేసిందని పేర్కొంది. కెరీర్ విషయంలో స్థిరంగా ఉండాలని, మనసుకు నచ్చిన పని చేయాలని తాను అందరికీ సలహా




ఇస్తానంటూ రష్మిక పేర్కొంది. కూర్గ్ లాంటి ఒక చిన్న పట్టణంలో పుట్టిన తాను, ఈరోజు ఈ స్థాయిలో అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే అని తెలియజేసింది. ఈ కావు, అన్నీ విలువైన అనుభవాలే. ఎల్లప్పుడూ ఉత్తమంగా ఉండేందుకు ప్రయత్నించండి. కానీ, ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి సారించండి అని స్ఫూర్తిదాయకమైన సలహాలు ఇచ్చింది. ఇక ఒక అభిమాని, "జీవితంలో ప్రతిదీ తప్పుగా జరిగే సమయంలో, కనీసం బతకాలని కూడా అనిపించకపోతే, ఎలా ఎదుర్కోవాలి? నేను విలువలేని మనిషినిగా అనిపిస్తోంది. దయచేసి సూచనలివ్వండి" అంటూ రష్మికను అడిగారు. దానికి స్పందించిన రష్మిక.. , "నీకు నమ్మకంగా ఉన్న వాళ్ళ మధ్య ఉంటే ఈ రోజు కూడా రేపూ, ఎల్లుండీ కొనసాగిస్తూ ఉంటే ఆ తరువాత నీకే అర్థం అవుతుంది.. నీవు ఎదుగుతున్నావు అని, కష్టాలని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నావు అని. ఆ తర్వాత నీ శక్తిని చూసి నీకే గర్వంగా అనిపిస్తుంది అంటూ రష్మిక చాలా తెలివిగా అభిమానికి సమాధానం ఇచ్చింది. ఆమెపై ప్రశంసల జల్లు కురుస్తుంది. కాగా, రష్మిక మందన్న గత రెండేళ్లలో నటించిన మూడు బ్లాక్‌బస్టర్ సినిమాలు యానిమాల్, పుష్ప 2, ఛావా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 3వేల 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన విషయం తెలిసిందే.

# అదే నా చివరి చిత్రం కావొచ్చు అంటూ అమీర్ కామెంట్స్ షాక్‌లో ఫ్యాన్స్


బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ చేయని ప్రయోగం లేదంటే అతిశయోక్తి కాదేమో. కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేసిన ఆయన ఎన్నో వెరైటీ పాత్రలు పోషించి అలరించారు. ఇప్పటికీ అదే శైలిలో నడుస్తున్నారు. అందుకే అభిమానులు ఆయనని ముద్దుగా బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ అంటుంటారు. ఆమీర్ ఖాన్ త్వరలో 'సీతారే జమీన్ పర్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్, తాను చాలా ఏళ్లుగా కలలు కంటున్న 'మహాభారతం' ప్రాజెక్ట్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మహాభారతం చిత్రం అనేది తన చిన్నప్పటి కల అని అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతీ భావోద్వేగం, ప్రతి మానవ సంబంధం మహాభారతంలో కనిపిస్తుంది. నేను దాన్ని



సినిమా రూపంలో మలచాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. ఈ సినిమా నా కెరీర్‌లో చివరి సినిమా కూడా కావొచ్చు అని ఆయన తెలియజేశారు. ఇలాంటి గొప్ప కథ తర్వాత నాకు ఇంకా ఏం చేయాలో కూడా అర్థం కాని పరిస్థితి. నాకు పని చేస్తూ చనిపోవాలని ఉంది కాని, బహుశా ఇదే చివరి సినిమా అవుతుందని ఆమీర్ అన్నారు. ఈ కామెంట్స్‌తో ఫ్యాన్స్ షాక్‌లో ఉండిపోయారు. మీరు ఎన్నో గొప్ప సినిమాలు చేయాలి, ఇప్పుడే రిటైర్మెంట్ ఆలోచన చేయకండి అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆమిర్ ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నారు. 'హ్యాపీ పటేల్', 'చార్ దిన్ కీ చాందనీ', 'మహాభారతం'తో పాటు జోయా అక్తర్ సినిమాలో కూడా నటిస్తున్నారు. అయితే మహాభారతం మాత్రం ఆమిర్ డ్రీమ్ ప్రాజెక్ట్ అంటున్నారు. అయితే రాజమౌళి కూడా మహాభారతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పినా%% ఆయన ఆ వైపు అడుగులు వేయలేదు. అయితే జక్కన్న కన్నా ముందు ఆమీర్ ఖాన్ రంగంలో దిగడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టనున్నట్లు చెప్పారు. అయితే స్క్రిప్ట్ రాయడానికి టైం పడుతుందని.. పైగా అన్ని క్యారెక్టర్లను ఒకే సినిమాలో చూపించలేం కాబట్టి సిరీస్ గా దీన్ని తెరపైకి తీసుకొస్తానంటూ పేర్కొన్నారు.

# ఓటీటీలోకి సమంత హారర్ థ్రిల్లర్ 'శుభం'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..!

ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై అగ్ర నటి సమంత నిర్మాతగా వ్యవహరించిన తొలి చిత్రం 'శుభం'. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రీయ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య పాత్రలు పోషించగా.. సినిమా బండి ఫేం ప్రవీణ్ కండ్రేగుల ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మే09న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం హారర్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం జూన్ 13 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. భీమిలీ(భీమునిపట్నం)కి చెందిన శ్రీను (హర్షిత్ మల్గిరెడ్డి) కేబుల్ టీవీ నెట్‌వర్క్‌ను నడుపుతూ తన స్నేహితుల(గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి)తో సరదాగా గడుపుతుంటాడు. ఈ క్రమంలోనే అతడికి డిష్ కుమార్ (వంశీధర్ గౌడ్) రూపంలో వ్యాపార పోటీ ఎదురవుతుంది. ఈలోగా బ్యాంక్‌లో పనిచేసే శ్రీవల్లి (శ్రియ కొంతం)తో శ్రీను పెళ్లి జరుగుతుంది. అయితే పెళ్లయిన అనంతరం కొత్త జీవితం మొదలుపెట్టిన శ్రీనుకు తొలి రాత్రే వింత అనుభవం ఎదురవుతుంది. టీవీలో 'జన్మ జన్మాల బంధం' సీరియల్ చూస్తున్నప్పుడు అతని భార్య శ్రీవల్లి వింతగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. శ్రీను స్నేహితుల భార్యలకూ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. రాత్రి 9 గంటలవగానే ఆత్మలు ఆవహించినట్టుగా ప్రవర్తిస్తూ, సీరియల్ ఆపేస్తే భర్తలపై దాడులకు దిగుతారు. సీరియల్ అయిపోయాక మళ్ళీ మామూలైపోతారు. ఈ విషయం బయటపడితే పరువు పోతుందని భయపడిన ఆ ముగ్గురు స్నేహితులు మొదట ఎవరికీ చెప్పరు. కానీ, ఊళ్లో అందరి ఇళ్లలోనూ ఇదే జరుగుతోందని తెలిసి షాక్ అవుతారు. అయితే అసలు 'జన్మ జన్మాల బంధం' సీరియల్‌కీ, ఈ ఆత్మలకీ సంబంధం ఏమిటి? ఈ సమస్యలకు పరిష్కారం కోసం మాయ మాతాశ్రీ (సమంత)ని ఎందుకు ఆశ్రయిస్తారు. ఆత్మల నుండి ఆ ఊరి మహిళలకు విముక్తి లభించిందా లేదా అన్నది ఈ సినిమా కథ.




# బద్మాషులు సినిమా బలగం లాంటి ఫీల్ గుడ్ మూవీ : డైరెక్టర్ శంకర్ చేగూరి

**సిరిసిల్ల టౌన్, జూన్ 1:** కుటుంబ సభ్యులతో కలిసి చూడాల్సిన చిత్రం "బద్మాషులు" అని మూవీ డైరెక్టర్ శంకర్ చేగూరి అన్నారు. సినిమాలో హాస్యంతోపాటు గ్రామీణ నేపథ్యం ఉంటుందన్నారు. ఈ మేరకు బద్మాషులు చిత్ర యూనిట్ సభ్యులు ఆదివారం సిరిసిల్లలో సందడి చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు శంకర్ చేగూరి సినిమాకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.
బద్మాషులు సినిమా బలగం లాంటి ఫీల్ గుడ్ మూవీ అన్నారు. హీరోలుగా మహేశ్ చింతలతోపాటు సిరిసిల్లకు చెందిన కారంపురి విద్యాసాగర్‌లు నటించారని తెలిపారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చిన్న పిల్లల నుండి పెద్దవాళ్లు అందరూ ఎటువంటి బూతులు లేని ఈ సినిమాను సరదాగా



చూడవచ్చునని చెప్పారు. సిరిసిల్లకు సినిమా ప్రమోషన్‌కు వచ్చిన సందర్భంగా మీరు ఆదరించిన తీరు సంతోషంగా ఉందన్నారు. బలగం సినిమాకు తక్కువ కాకుండా బద్మాషులు సినిమా ఉంటుందన్నారు. ఈ నెల 6న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని థియేటర్లలో సినిమా విడుదల కానుందని చెప్పారు. చిన్న సినిమాను ఆదరించి విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రేక్షక దేవుళ్లపై ఉందన్నారు. హీరోలుగా నటించిన చింతల మహేశ్, కారంపురి విద్యాసాగర్లు మాట్లాడుతూ సినిమా 2గంటల పాటు హాస్యంతో అలరిస్తుందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి సినిమాను చూడవచ్చునని తెలిపారు. ప్రేక్షకులు తమ సినిమాను మీ సినిమాలా భావించి ఆదరించాలని కోరారు. ఈ నెల 6న థియేటర్‌కు వెళ్లి సినిమాను విజయం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆకునూరి దేవయ్య, నక్క శ్రీకాంత్, గజ్జెల అశోక్, తదితరులున్నారు.

# మ్యాడ్ హీరో గ్యాంబ్లర్స్ ట్రైలర్ మామూలుగా లేదుగా.. పక్కా హిట్టేనా?

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగీత్ శోభన్ ఇప్పుడు తన ప్రధాన పాత్రలో గ్లాంబ్లర్స్ అనే చిత్రంతో ప్రేక్షకులని పలకరించేందుకు సిద్ధమయ్యాడు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు థియేటర్స్‌లోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ జోరుగా చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు. నాలుగు రోజుల క్రితం టీజర్, ఫస్ట్ సాంగ్ ను రిలీజ్ చేసారు. తాజాగా ట్రైలర్ ను ఆవిష్కరించారు.'ఆడటం చేతగాని వాడికి జూదం అంటే నేరం అనిపిస్తుంది.. ఆడటం తెలిసిన వాడికి జూదం నేరం కాదు ' అంటూ ప్రారంభమైన ఈ ట్రైలర్ లో ఒక క్లబ్ లో జరిగే సన్నివేశాలను చూపించారు. ఇందులో కొందరు వ్యక్తులు క్లబ్ లో గేమ్ ఆడటం, హీరో వాళ్ళతో ఏదో డీల్ సెట్ చేసుకోవడం, దాని వెనుక ఇంకేదో మిస్టరీ ఉందని అనుకునేలా ఈ ట్రైలర్ ఉంది. ఈ చిత్రంలో మిస్టరీతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ దండిగా ఉంటుందని అర్థమవుతుంది. మ్యాడ్, 'మ్యాడ్ స్క్వేర్' సినిమాల్లో కామెడీతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్.. గ్యాంబ్లర్స్ అనే చిత్రంలో చాలా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. కౌబాయ్ తరహా కాస్ట్యూమ్స్ లో కనిపించి




ఆకట్టుకున్నారు. ప్రశాంతి చారులింగా, రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్, సాయి శ్వేత, జస్విక, భరణి శంకర్, మల్హోత్ర శివ, శివారెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, మధుసూదన్ రావు తదితరులు ఈ చిత్రంలో ఇతర పాత్రలు పోషించారు. ప్రముఖ రచయిత, దర్శకుడు విజయేంద్రప్రసాద్ దర్శకత్వంలో శ్రీవల్లి అనే సైన్స్ ఫిక్షన్ సినిమాను నిర్మించిన నిర్మాతలు సునీత, రాజ్‌కుమార్ బృందావనంలు రేష్మాస్ స్టూడియోస్, స్నాప్ అండ్ క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కేఎస్‌కే చైతన్య ఈ చిత్రానికి దర్శకుడు. పూర్తి వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించగా, ఈ చిత్రం చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జూన్ 6న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# అల్లు అర్జున్-అట్లీ ప్రాజెక్ట్.. షూటింగ్ స్టార్ట్ అయ్యేది అప్పుడేనా.!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. "పుష్ప 2: ది రూల్" తర్వాత అల్లు అర్జున్ చేయబోయే 22వ సినిమా ఇది. జవాన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అట్లీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇది సైన్స్ ఫిక్షన్, యాక్షన్-ఫాంటసీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుందని తెలుస్తోంది. సినిమాకు హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించడానికి ప్రముఖ స్టూడియోలతో



భాగస్వామ్యం కుదుర్చుకున్నారని సమాచారం. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్ జూన్ 5 నుంచి ప్రారంభంకాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. త్వరలోనే ఈ విషయంపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ త్రిపాత్రాభినయం చేసే అవకాశం ఉందని, అలాగే ఆరుగురు కథానాయికలు కూడా ఉంటారని వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా టైటిల్‌గా "ఐకాన్" లేదా "సూపర్‌హీరో" వంటి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# హార్డ్ డిస్క్ మిస్సింగ్ వెనుక మంచు మనోజ్ ఉన్నాడా.. దిమ్మ తిరిగే క్లారిటీ ఇచ్చాడు..!

గత కొద్ది రోజులుగా కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్ వ్యవహారం నెట్టింట ఎంత చర్చనీయాంశం అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇది మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కాగా,ఇందులో ఎంతో మంది టాప్ మోస్ట్ ఆర్టిస్టులు నటించారు. జూన్ 27న చిత్రం రిలీజ్ అవుతుందని ప్రకటించగా, ఈ సమయంలో హార్డ్ డిస్క్ మిస్ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల మంచు విష్ణు.. ఈ మిస్సింగ్ వ్యవహారం గురించి స్పందిస్తూ..తన తమ్ముడు మనోజ్ మనుషులే ఈ పని చేశారని విష్ణు సందేహించారు. మనోజ్ ఇంట్లో పనిచేసే రఘు, చరిత అనే వ్యక్తులే ఈ పని చేసి ఉంటారని సంచలన కామెంట్స్ చేశారు. అయితే వారే స్వయంగా చేశారా.. ? లేక వారితో ఎవరైనా చెప్పి చేయించారా అన్నది తనకు తెలియదంటూ విష్ణు చెప్పడం చర్చనీయాంశం అయింది. అయితే విష్ణు కామెంట్స్‌పై తాజాగా మంచు మనోజ్ స్పందించాడు. మంచు మనోజ్ ప్రధాన పాత్రలో నటించిన 'భైరవం' సినిమా ఇటీవల రిలీజై మంచి విజయం సాధించింది. ఈ క్రమంలో శనివారం ఈ మూవీ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇందులో భాగంగా కన్నప్ప హార్డ్ డ్రైవ్ కు సంబంధించిన ప్రశ్న అడగ్గా..






"మీకే ఇచ్చాను కదా ఎక్కడుంది?" అని మనోజ్ ఎదురు ప్రశ్నిస్తూ గట్టిగా నవ్వేశారు. ఒకప్పుడు సరదాగా ఏదో మాట్లాడాను కానీ, బర్త్ డే తర్వాత అలాంటివి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నానని చెప్పారు. హార్డ్ డిస్క్ విషయంలో మాత్రం తాను మాట్లాడనని అన్నారు. ఒక సినిమా అనేది చాలా మంది కష్టంతో కూడుకున్నది.. అందుకే తాను కన్నప్ప సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు రీరిలీజులతో కొత్త సినిమాలని చంపుకోకూడ దని 'ఖలేజా' చిత్రాన్ని ఉద్దేశిస్తూ మంచు మనోజ్ కామెంట్స్ చేసారు. మంచు మనోజ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. అయితే మిస్ అయిన హార్డ్ డిస్క్ లో వీఎఫ్ఎక్స్ పూర్తి చేసిన 70 నిమిషాల వీడియో ఫుటేజ్ ఉందని, కానీ పూర్తి సన్నివేశాలు అందులో లేవంటూ విష్ణు ఇటీవల స్పష్టం చేశారు. అయితే దానికి పాస్ వర్డ్ ఉందని, 99 శాతం దాన్ని ఎవరూ క్రాక్ చేయలేరని, ఒక శాతం ఛాన్స్ మాత్రమే ఉందని అన్నారు. సినిమాకి ఎందరో కష్టపడ్డారని, ఒకవేళ ఆ సన్నివేశాలు లీక్ చేసినా ఎవరూ దాన్ని ఎంకరేజ్ చేయొద్దంటూ కూడా విష్ణు కోరారు.

# థియేటర్‌లో డిజాస్టర్.. ఓటీటీలో మాత్రం కేక పెట్టిస్తుందిగా..!

ఈ మధ్య కాలంలో కొన్ని సినిమాలు థియేటర్స్‌లో అంతగా అలరించకపోయిన ఓటీటీలో మాత్రం ప్రభంజనాలు సృష్టిస్తున్నాయి. నితిన్, శ్రీలీల, వార్నర్ ముఖ్య పాత్రలలో రూపొందిన రాబిన్ హుడ్ చిత్రం థియేటర్స్‌లో అంతగా అలరించలేకపోయింది. కాని ఈ మూవీకి ఓటీటీలో మాత్రం అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఓ బాలీవుడ్ చిత్రం కూడా థియేటర్‌లో డబుల్ డిజాస్టర్‌గా మిగిలింది. కాని ఓటీటీలో గత్తర లేపుతుంది. మరి ఆ చిత్రం మరేదో కాదు బాలీవుడ్ లో తెరకెక్కిన బెల్ బాటమ్ . అక్షయ్ కుమార్ హీరోగా నటించిన ఈ సినిమా రూ. 150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కింది. 2021 ఆగస్టు 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్ మహమ్మారి ఆంక్షల మధ్యే విడుదలైంది. సినిమా ఇండస్ట్రీని తిరిగి కోలుకునేలా చేసేందుకు బ్రేవ్ స్టెప్‌గా ముందుకు వచ్చిన ఈ సినిమాకి ప్రేక్షకుల నుండి సరైన రెస్పాన్స్ రాలేదు. 'బెల్ బాటమ్' మొదటి రోజున కేవలం రూ. 2.75 కోట్లు సంపాదించింది. ఈ సినిమా 1980ల నేపథ్యంలో రూపొందగా, ఇందులో వాణి



కపూర్ అక్షయ్ భార్యగా యాక్ట్ చేసింది. హుమా ఖురేషి, ఆదిల్ హుస్సేన్, అనిరుద్ధ్ దేవ్ కూడా కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఓటీటీలో ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆట్టుకుంటుంది. 'బెల్ బాటమ్' మూవీ 1984లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం హైజాక్ అయిన ఘటన ఆధారంగా రూపొందిన స్పై థ్రిల్లర్. బందీలను రక్షించడానికి పనిచేసే ధైర్యవంతుడైన (రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్) ఏజెంట్ పాత్రలో అక్షయ్ కుమార్ నటించారు. ఇందులో లారా దత్తా మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పాత్రలో నటించింది.. రంజిత్ ఎం. తివారీ దర్శకత్వం వహించిన 'బెల్ బాటమ్'ను పూజా ఎంటర్‌టైన్‌మెంట్, ఎమ్మె ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో వాషు భగ్నాని, జాకీ భగ్నాని, దీప్శిఖా దేశ్‌ముఖ్, మోనిషా అద్వానీ, మధు భోజ్వానీ, నిఖిల్ అద్వానీ నిర్మించారు. ఓటీటీలో ఈ చిత్రాన్ని చూసి ఇప్పుడు ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియా డైరెక్టర్, కంటెంట్ హెడ్ విజయ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, 'ఈ సినిమాను ప్రేక్షకులు చాలా బాగా ఆదరించారు. ఈ కథను ప్రపంచంలో ఉన్న ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. మంచి స్క్రిప్ట్, అదిరిపోయే పర్ఫార్మెన్స్‌తో ఈ చిత్రం ఉంటుంది. మా కంటెంట్ లైబ్రరీలో అద్భుతమైన సినిమాల్లో ఒకటిగా నిలిచింది అని చెప్పుకొచ్చారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com